తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
ఆదివారం
06 సెప్టెంబర్ 2026
పేజీలు : 8
Follow :

# కిరాణా దుకాణంలో చోరీ..

❍ మహిళా నిందితురాలు అరెస్ట్ చోరీ సొత్తు స్వాధీనం..

❍కేసును చాకచక్యంగా చేదించిన సదాశివనగర్ పోలీసులు




వార్తా లోపలి పేజీలో

# ఉపాధ్యాయుల బోధనలే నిరంతర ప్రేరణ

## కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**

ఉపాధ్యాయుల బోధనలు, సూచనలు తనకు నిరంతరం ప్రేరణనిస్తూ పట్టణ అభివృద్ధి కోసం పనిచేసేలా స్ఫూర్తినిస్తున్నాయని కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి పట్టణంలోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇప్ప ఉమారాణి మాట్లాడుతూ, తన చిన్ననాటి విద్యాభ్యాసంలో బోధించిన ఉపాధ్యాయులు చూపిన అభిమానం, అందించిన విలువైన సూచనలను గుర్తు చేసుకున్నారు. రాజకీయాలు తనకు కొత్త అయినప్పటికీ, నిరంతరం ఉత్సాహంతో పనిచేస్తూ పట్టణ అభివృద్ధిపై ఆలోచించేందుకు ఆనాటి ఉపాధ్యాయుల బోధనలు, స్ఫూర్తి ఎంతో ఉపయోగపడుతున్నాయని తెలిపారు. జిల్లా నుంచి జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారి సేవలను ఆమె అభినందించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.

**ఉత్తమ ఉపాధ్యాయులకు పురస్కారాలు:**

కార్యక్రమంలో జిల్లాలో ఎంపికైన

వార్తా లోపలి పేజీలో

# వినాయక చవితి ఉత్సవాలకు పటిష్ట భద్రతా చర్యలు

## ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి: అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**

కామారెడ్డి జిల్లాలో వినాయక చవితి ఉత్సవాలు, విగ్రహాల నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 14 నుంచి 24వ తేదీ వరకు వినాయక చవితి ఉత్సవాలు, సెప్టెంబర్ 24న విగ్రహాల నిమజ్జనం జరగనున్న నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో నీటి లోతును ముందుగానే గుర్తించి, ప్రమాదాల నివారణకు ప్రొఫెషనల్ ఈతగాళ్లు, పడవలు, రక్షణ జాకెట్లు, వైద్య బృందాలు, అంబులెన్స్‌లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వినాయక మండపాల ఏర్పాటుకు పోలీసుల నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, మైక్‌ల వినియోగానికి కూడా అనుమతి తప్పనిసరిగా పొందాలని నిర్వాహకు లకు సూచించారు. నిర్ణీత సమయానికి మించి ధ్వని వ్యవస్థలను వినియోగించరాదని, ఆసుపత్రులు,




పాఠశాలలు, ప్రార్థనా స్థలాల సమీపంలో అధిక శబ్దం చేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. నిమజ్జనం రోజున శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ కు ప్రత్యేక చర్యలు, అగ్నిప్రమాదాల నివారణకు అగ్నిమాపక సిబ్బంది, వాహనాలను సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల మేరకు మద్యం విక్రయాలపై నిషేధాజ్ఞలు అమలు చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి, పర్యావరణహిత వినాయక విగ్రహాలను వినియోగించేలా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని ఎన్.వై. గిరి తెలిపారు. ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు అధికారులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నర్సింహారెడ్డి, ఆర్డీవోలు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్ హిమబిందు, ఆర్అండ్‌బీ, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# గురువులే భావితరాల రూపశిల్పులు

❍ రాష్ట్రంలోనే కరీంనగర్ జిల్లాను అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

❍ధైర్యంగా, నిబద్ధతతో పని చేయండి

❍కరీంనగర్ ను విద్యా కేంద్రంగా తీర్చిదిద్దుదాం: కలెక్టర్ చిత్రా మిశ్రా



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 05 (జనంసాక్షి) :**

గురువులే భావితరాల రూపశిల్పులని, మన అజ్ఞానాన్ని తొలగించి జ్ఞానవంతులుగా తీర్చిదిద్దే ఉపాధ్యాయ వృత్తి మహోన్నతమైందని కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ చిత్రా మిశ్రా, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఈవో చైతన్య జైనీ, విద్యాశాఖ ఏడి ప్రశాంత్ రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై మాట్లాడుతూవిద్యార్థులకు పాఠశాల రెండో ఇల్లు అని, బాల్యం నుంచే పాఠ్యాంశాలతో పాటు శుభ్రత, ధైర్యం, క్రమశిక్షణ నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మేము ఇలాంటి స్థితిలో ఉన్నామంటే మాకు చదువు చెప్పిన ఉపాధ్యాయులే కారణమని, నా ఉన్నతికి కారణమైన ఉపాధ్యాయులను నిత్యం గుర్తు చేసుకుంటూ ఉంటానని పేర్కొన్నారు.

వార్తా లోపలి పేజీలో

# గ్యారెంటీ కార్డుతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే..!

❍ యువత..విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పాలే

❍ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




**మంథని, సెప్టెంబర్ 05, (జనంసాక్షి) :**

ప్రజలు మాటలు చెబితే నమ్మరని గ్యారెంటీ కార్డుతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, యువత..విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో 420 హామీలతో తెలంగాణ ప్రజలకు అంకితమని చెప్పి, వాటిని పక్కకు పారేసారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ 1,000 రోజుల విఫల పాలనలో విద్యార్థులు , యువతకు ఇచ్చిన హామీలు ఫీజు రియంబర్స్మెంట్ , జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ ల పై మంథని పట్టణంలో నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇచ్చిన హామీలు, ఆరు గ్యారెంటీలు వంద రోజుల్లోఅమలు చేస్తామని చెప్పి వేయి రోజులైనా ఏ మాత్రం సోయి లేకుండా డిల్లీకి మూటలు మోస్తున్నారని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్ర సంపదంతా రాహుల్ గాంధీ అకౌంట్లకు వేస్తూ ఇక్కడి ప్రజలకు మాత్రం రూపాయి ఇవ్వడం లేదని ఆరోపించారు. ఒకవైపు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సబ్బండ వర్గాలు అడుగుతుంటే కాంగ్రెస్సోళ్లు మాత్రం ఒకరు తప్పితే ఒకరు ఢిల్లీకి పోయి కప్పం కడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పాలకులు పదవులు వస్తే పైసలు సంపాదించుకుంటున్నరే తప్ప ప్రజల గురించి ఏనాడు ఆలోచన చేస్తలేరన్నారు. కమిషన్‌ల కోసమే ఈనాడు కాళేశ్వరం ఆలయాన్ని కూల్చివేస్తున్నారని, శ్రావణ మాసం భక్తులు పూజలు చేసుకుంటారని చెప్పినా వినకుండా కూల్చివేతలు మొదలుపెట్టారన్నారు. అధికారంలోకి రాగానే మొదటి సంవత్సరంలోనే క్యాబినెట్‌లో తీర్మాణం చేసి

వార్తా లోపలి పేజీలో

# గ్యారెంటీ కార్డుతో ప్రజలను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే..!

**❍ యువత..విద్యార్థులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయో చెప్పాలే ❍ మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**

మెగా డీఎస్సీ ప్రకటిస్తామని చెప్పిన మూడేళ్లయినా ఆ ఊసే ఎత్తడం లేదన్నారు. మొదటి ఏడాదిలోపూ రెండులక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తమని ప్రకటించి ఆనాడు కేసీఆర్ నోటిఫికేషన్ ఇచ్చి పరీక్షలు పెట్టిన వాటికి పత్రాలు ఇస్తూ మేమే ఇస్తున్నమని గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. ఉద్యోగాల భర్తీలో మంత్రుల మాటలకు పొంతన లేదని, ఒక్కొక్కరు ఒక్కో లెక్క చెప్తున్నారని దుయ్యబట్టారు. ప్రభుత్వ రంగ కాంట్రాక్ట్ రంగంలోనిరుద్యోగ యువతకు అవకాశం కల్పిస్తాం రిజర్వేషన్‌లు ఇస్తామన్నరని కానీ ఏ ఒక్కరికి ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించలేదని విమర్శించారు. ఐదు లక్షల ఏటీఎం భరోసా కార్డు అంటూ విద్యార్థులను మోసం చేసిన ఘనత వాళ్లది అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో స్కూల్‌లు ఏర్పాటు చేస్తమని, ట్రాన్స్‌పోర్ట్ సౌకర్యం కల్పిస్తామని, ఫీజు రీయింబర్స్‌ను మెరుగుపరుస్తామని, స్కాలర్‌షిప్‌లు పెంచి సకాలంలో అందేలా చూస్తమని మానీఫెస్టోలో రాసిండని ఇప్పటి వరకు ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. 40 ఏండ్లు అవకాశం ఇస్తే ఉద్యోగాలు ఇచ్చే మంత్రిగా ఉండి ఒక ఐటీ కంపెనీ తీసుకురాలేదని, ఇండస్ట్రీ ప్రతిపాదన చేయలేదన్నారు. ఉన్న ఊరికి సేవ చేయాలని అమెరికాకు పోయి సిపాయి మాటలు మాట్లడుతున్నాడని, మరి ఆయన సొంతూరు ధన్వాడకు ఏం చేసిండో చెప్పాలన్నారు. కళ్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇస్తమని అక్కాచెల్లెలను నమ్మించారని, ఈనాడు కేసీఆర్ ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి చెక్కులను ఇస్తున్నారే కానీ ఇచ్చిన హామీ ప్రకారం తులం బంగారం ఇయ్యాలని సోయిలేదన్నారు. రైతులు మహిళలు, కార్మికులు, యువత, విద్యార్థుల గురించి ఆలోచన చేయకుండా వేయి రోజులుగా మోసం చేస్తూనే ఉన్నారని, కమీషన్‌ల కోసం అభివృద్ధి పేరిట వ్యాపారాలను ధ్వంసం చేస్తున్నారని, మంథనిలో ఎక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు అయ్యాయని రోడ్ల విస్తరణ చేస్తున్నారని, కేవలం అన్నాతమ్ముళ్ల కమీషన్‌ల కోసమే పనులు జరుగుతున్నాయని, ఆ పనులకు సైతం ఇక్కడి కాంట్రాక్టర్‌లకు ఇవ్వకుండా హైదరాబాద్‌లో కమీషన్‌లు మాట్లాడుతున్న పనులు అప్పగిస్తున్నారని అన్నారు. మన పిల్లలకు ఉద్యోగం ఇస్తే, ఒక ఇండస్ట్రీ పెడితే కమీషన్‌లు రావు కనుకనే ఆలోచన చేయడం లేదన్నారు. మీరు చేసిన పాపం కడుక్కోవాలంటే ఢిల్లీకి కప్పం కట్టడం ఆపి ఇచ్చిన హామీలు, పథకాలు అమలు చే యాలని ఆయన డిమాండ్ చేశారు.



## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అన్వర్

**కమాన్ పూర్, సెప్టెంబర్ 05, (జనంసాక్షి) :** వరుసగా రెండోసారి కాంగ్రెస్ పార్టీ కమాన్ పూర్ మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించినందుకు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కి కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్ కృతజ్ఞతలు తెలిపారు. శనివారం హైదరాబాద్ లోని సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసిన సయ్యద్ అన్వర్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లే రామ్మూర్తి , మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు రంగు సత్యనారాయణ గౌడ్ ,శిలారపు మల్లయ్య ,బొంగోని సదయ్య ,పొనగంటి కుమార్ ,గుమ్మడి శ్రీనివాస్ , బంగారు కళ్యాణి మహేష్, నాయకులు బాబూరావు ,సయ్యద్ ఇక్బాల్ , మల్యాల మహేష్ గౌడ్ , కమాన్ పూర్ 7 వ వార్డు సభ్యులు పంజా సాయిరామ్ గౌడ్ పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శించిన సిపిఐ నేత చాడ..

**ప్రజా సేవే లక్ష్యంగా పనిచేసిన మాజీజెడ్పిటిసి రవీందర్ సేవలు మరువలేనివి..**

**చిగురుమామిడి సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** మండలంలోని ముల్కనూర్,లంబాడిపల్లె,చిగురుమామిడి తదితర గ్రామాల్లో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన జిల్లెల్ల కొమురయ్య, పందిపెల్లి శ్రీనివాస్, లంబాడిపల్లి గ్రామంలోని కయ్యం లింగయ్య, నాగేల్లి కనకారెడ్డి,అలాగే చిగురుమామిడి మండల కేంద్రంలో కోనేటి వెంకవ్వ,మాజీజెడ్పిటిసి గీకురు రవీందర్ కుటుంబాలను మాజీశాసనసభ్యులు,సిపిఐ జాతీయ మాజీకార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డితోపాటు మండల కార్యదర్శి నాగేల్లి లక్ష్మారెడ్డి, మాజీజెడ్పిటిసి,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే స్వామిలతో కలిసి శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారి మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రజా సేవే లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొని సర్పంచ్ గా,సింగిల్ విండో డైరెక్టర్ గా,మాజీ జెడ్పిటిసి గా పార్టీ మండల అధ్యక్షుడిగా పనిచేసి మండల ప్రజలకు ఎన్నో సేవలందించారని చాడ వెంకటరెడ్డి గుర్తు చేశారు. ఈ పరామర్శ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గూడెం లక్ష్మి,సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు ముద్రకోల రాజయ్య,తేరాల సత్యనారాయణ,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కాంతాల శ్రీనివాసరెడ్డి, ముల్కనూర్ ఉప సర్పంచ్,పైడిపల్లి వెంకటేష్,కయ్యం వీరన్న, లంబాడి పల్లి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి, కయ్యం తిరుపతి,చిగురుమామిడి పదవ వార్డు సభ్యురాలు రాకం అంజవ్వ చిగురుమామిడి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి అణువోజు జనార్ధన్ చిగురుమామిడి గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు చెరుకు చిన్న సమ్మయ్య,ఇందుర్తి సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఉస్మాన్,అందే పుల్లయ్య, గూళ్ళ రాజు తదితరులు ఉన్నారు.



## కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై పార్టీలో భారీ చేరికలు

**హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు**

**వీణవంక సెప్టెంబర్ 5 (జనంసాక్షి)** వీణవంక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై శనివారం మండలంలోని కోర్కల్ గ్రామానికి చెందిన సర్పంచ్ పూదరి రమ్యకృష్ణ అనిల్,వార్డు సభ్యులు కుల సంఘ నాయకులు,వివిధ పార్టీలకు చెందిన సుమారు150 మందికి హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో మండలంలోని కిష్టంపేట్ గ్రామ ఓ ఫంక్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ప్రణవ్ బాబు మాట్లాడుతూ కోర్కల్ గ్రామంలో ఇసుక మీద ఆధారపడి జీవనం సాగిస్తున్న మాకు సాండ్ టాక్స్ కల్పించి జీవనోపాధి కల్పించారని,కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు చేరి వారు సంతోషంగా ఉన్నారని అన్నారు. గ్రామంలోని కొన్ని సమస్యలు ప్రణవ్ బాబు దృష్టికి తీసుకురాగా వాటిని పరిష్కరిస్తానని తెలిపారు. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేస్తామని ఒడితల ప్రణవ్ బాబు అన్నారు. సంక్షేమం,అభివృద్ధి రెండు ప్రధానంగా ముందుకు వెళ్తున్నామని,అధికారంలోకి వచ్చి1000 రోజులు అయిన సందర్భంగా పార్టీలో చేరడం శుభపరిణామమని అన్నారు. కోర్కల్ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని నిధులు,కేటాయించి అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు ఎండి సాహెబ్ హుస్సేన్,గంగాడి తిరుపతిరెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి,నాయకులు వావిలాల సత్యనారాయణ,సర్పంచుల ఫోరం అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,నల్ల కొండాల్ రెడ్డి,కామిడీ శ్రీపతి రెడ్డి,పొన్నగంటి మల్లయ్య,కర్రతిరుపతి రెడ్డి,కర్ర రామ్ గోపాల్ రెడ్డి, బోయిని విద్యాసాగర్,ప్రజాప్రతినిధులు వివిధ గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులను సన్మానించిన గుండారం సర్పంచ్



**కమాన్ పూర్, సెప్టెంబర్ 05, (జనంసాక్షి) :** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండలం గుండారం గ్రామంలోని ప్రభుత్వ యుపిఎస్ పాఠశాలలోని ఉపాధ్యాయులను గ్రామ సర్పంచ్ జంగిలి పోచాలు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయులకు శాలువాలు కప్పి సత్కరించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ పోచాలు మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితాల్లో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. తల్లిదండ్రుల తర్వాత విద్యార్థులకు మంచి మార్గనిర్దేశం చేస్తూ, క్రమశిక్షణ, నైతిక విలువలు, విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులను సన్మానించడం ఆనందంగా ఉందని, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న గురువులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన సర్పంచ్ లు

**కమాన్ పూర్, సెప్టెంబర్ 05, (జనంసాక్షి) :** హైదరాబాద్ లోని సచివాలయంలో మంత్రి శ్రీధర్ బాబును పెద్దపల్లి జిల్లా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ లు శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా తమ తమ గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని సర్పంచ్ లు మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రాలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ సర్పంచ్ లు రంగు సత్యనారాయణ గౌడ్, పొనగంటి కుమార్, గుమ్మడి శ్రీనివాస్, బొంగొని సదయ్య గౌడ్, సిలారపు మల్లయ్య, బంగారి కళ్యాణి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎంబీబీఎస్ సీటు సాధించిన అక్షితకు ఘన సన్మానం

**మందకృష్ణ మాదిగ పోరాట ఫలితంగానే ఎస్సీ వర్గీకరణ.. విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభించాలి: ఎమ్మార్పీఎస్ నాయకులు**

**సిరికొండ సెప్టెంబర్ 05 (జనం సాక్షి ):** సిరికొండ మండలం పందిమడుగు గ్రామానికి చెందిన కుమారి అక్షిత నీట్ పరీక్షలో ప్రతిభ కనబరిచి ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ సిరికొండ మండల నాయకులు ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎంబీబీఎస్ సీటు సాధించడం అక్షిత ప్రతిభకు నిదర్శనమని, ఆమెను ఆదర్శంగా తీసుకుని గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి సుదీర్ఘ పోరాట ఫలితంగా ఎస్సీ వర్గీకరణ అమలులోకి రావడం జరిగిందని, దాని ద్వారా అర్హత కలిగిన విద్యార్థులకు మరిన్ని విద్యా అవకాశాలు అందుతున్నాయని నాయకులు పేర్కొన్నారు. అక్షిత భవిష్యత్తులో వైద్య రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగి పేదలకు సేవ చేయాలని వారు ఆకాంక్షించారు. ఆమె కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పిప్పర సంజీవ్ మాదిగ, సిరికొండ మాజీ సర్పంచ్ రవిశంకర్, రావుల బాలరాజు, గణేష్, ప్రవీణ్, రాజేందర్, సత్యం, కృష్ణ, ప్రేమ్ కుమార్, చిట్యాల శ్రీధర్, విప్పర రంజిత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# గురువులే భావితరాల రూపశిల్పులు

అన్ని వృత్తుల వారిని తయారు చేసేది ఉపాధ్యాయ వృత్తి అని ఇలాంటి వృత్తిలో ప్రతి నిమిషం బాధ్యతగా పనిచేస్తూ, రాష్ట్రంలోనే జిల్లాను అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల విద్యాసామర్థ్యాలు పెంపొందించేందుకు ఫౌండేషనల్ లిట్రసి అండ్ న్యూమరసీ పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. పాఠశాలల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు విద్య అందించాలని, అన్ని పాఠశాలల ప్రగతి పై మండలాల వారిగా డీటెయిల్ రివ్యూ నిర్వహించాలని, మరిన్ని సిఎస్ఆర్ నిధులు తెచ్చి పాఠశాలలను మెరుగుపరుస్తామన్నారు. ఎలాంటి సమస్యలు ఉన్నా ఉపాధ్యాయులు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. భయంతో కాకుండా నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని, జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విద్యారంగ అభివృద్ధికి పాటుపడుతున్నారని వారి తోడ్పాటును అభినందించారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ... సామాన్యులను అసామాన్యులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని పేర్కొన్నారు. వ్యక్తి ఉన్నత స్థానంలో నిలిచేందుకు ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, విద్యార్థుల్లోని సృజనాత్మకత వెలికి తీసేలా పాఠాలు బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ... నగరపాలిక పరిధిలోని పాఠశాలలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. సైన్స్ మ్యూజియంను ఆధునీకరించామని త్వరలో ప్రారంభిస్తామని పేర్కొన్నారు. డీఈవో చైతన్య జైని మాట్లాడుతూ... విద్యార్థుల ప్రగతికి అనేక కార్యక్రమాలు రూపొందిస్తున్నామని, భాగస్వాములు అవుతున్న ఉపాధ్యాయుల కృషిని కొనియాడారు. కలెక్టర్ మార్గదర్శకత్వం మరింత స్ఫూర్తిని ఇస్తుందని వివరించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేశం మాట్లాడుతూ... పుస్తక పఠనం కోసం విద్యార్థులకు సహకారం అందిస్తూ, వసతులు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యారంగంలో విశిష్ట సేవలందించిన ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులు అందించి సన్మానించారు. కార్యక్రమంలో పరీక్షల విభాగం సెక్రటరీ భగవంతయ్య, స్పెషల్ అధికారులు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, దాసి శ్రీనివాస్, మహేందర్, జీ సీడీఓ ఉమారాణి, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, ఎంఈఓ లు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## తప్పుడు మరణ ధృవీకరణ పత్రం జారీ చేసిన పంచాయతీ కార్యదర్శిపై విచారణ..

### తక్షణ చర్యలకు ప్రజాప్రతినిధుల డిమాండ్..

### ఇందుర్తి జీపిలో విచారణ చేపట్టిన కరీంనగర్ డిఎల్ పిఓ

**చిగురుమామిడి సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
తప్పుడు మరణ ధృవీకరణ పత్రం జారీ చేసిన ఇందుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శిపై సమగ్ర విచారణ జరిపి,తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇందుర్తి ఉపసర్పంచ్ చింతపూల అనిల్ కుమార్,పలువురు వార్డు సభ్యులు తిరుపతి, కిరణ్, అనిల్, లావణ్య, విజయలు ఆగస్టు 24న కరీంనగర్ ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు కరీంనగర్ డిఎల్ పి ఓ హరికిషన్,చిగురుమామిడి ఎంపీవో కిరణ్ కుమార్ లు ఇందుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం ప్రాథమిక విచారణ చేపట్టారు. ఇందుర్తి గ్రామానికి చెందిన షేక్ జహాబీ (భర్త షేక్ షర్ఫుద్దీన్) అనే మహిళ 02-09-2025న మరణించారు.అయితే సదరు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఆమె 02-06-2026న మరణించినట్లుగా తప్పుడు వివరాలతో మరణ ధృవీకరణ పత్రాన్ని జారీ చేశారని ఫిర్యాదులో ఆరోపించారు.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా, విధుల దుర్వినియోగానికి పాల్పడి ఇలాంటి తప్పుడు పత్రాలు ఇవ్వడంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారని ఉపసర్పంచ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శి వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని,గ్రామంలో ఇలాంటి తప్పుడు ధృవీకరణ పత్రాలు ఇంకేమైనా జారీ చేశారా,అనే కోణంలో కూడా విచారణ జరపాలని అధికారులను కోరినట్లు తెలిపారు.



## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి ఘన సన్మానం

**సదాశివనగర్ సెప్టెంబర్5 (జనంసాక్షి)**
జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న మోడెగాం ఎం.పి.యు.పి.ఎస్ పాఠశాల ఎస్జీటీ ఉపాధ్యాయుడు హనుమంతోల్ల బాలకిషన్ను ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. కామారెడ్డిలోని కళాభారతి ఆడిటోరియంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్, మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి చేతుల మీదుగా బాలకిషన్ను శాలువా, పుష్పగుచ్చంతో సత్కరించారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు బాలకిషన్ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేశానని తెలిపారు. అలాగే గ్రామస్తుల సహకారంతో పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం వల్లే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కిందని పేర్కొన్నారు.విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తూ, పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న గ్రామస్తులు, విద్యార్థులు, తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

మల్యాల సెప్టెంబర్ 5 (జనం సాక్షి)
మల్యాల మండలం కొంపల్లి తాటిపెల్లి గ్రామ శివారులో శనివారం కొందరు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై సందీప్ తన సిబ్బందితో కలిసి సంఘటనా స్థలానికి వెళ్లి,పేకాట ఆడుతున్న తాటిపల్లి మరియు లంబాడిపల్లి గ్రామానికి చెందినా 5 మంది వ్యక్తులను పట్టుకొని,వారి నుండి రూ.10,050 నగదు మరియు పేకాట కార్డులను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.




## శంకరపట్నంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే కవ్వంపల్లి

**శంకరపట్నం సెప్టెంబర్ 5 జనంసాక్షి:**
శంకరపట్నం మండలంలోని కాచాపూర్ గ్రామం లో శనివారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్య క్రమాలు నిర్వహించారు. మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారం భించారు. ఈ సందర్భంగా ఉపకేంద్రం ద్వారా గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందు బాటులోకి వస్తాయని అధికారులు తెలిపారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో ఇంది రమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను లబ్ధిదారులకు సంబంధించిన ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 13 మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడు తూ.. పేద, నిరుపేద కుటుంబాల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించేందుకు ప్రభుత్వం



కృషి చేస్తోందని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంతింటి కలను సాకారం చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆరోగ్య ఉపకేంద్రాలను బలోపేతం చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఊకంటి మాధవి, తహసీల్దార్ కే. సురేఖ, డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రభుదాస్, మండల వైద్యాధికారి గోట్టే శ్రావణ్ కుమార్, హుజురాబాద్ ఏఎంసీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్లు గాజుల మహేష్, కీసర సంపత్, గోపగోని బసవయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండారి తిరుపతి, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి గట్టు తిరుపతి, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు సన్మానం

**చొప్పదండి, సెప్టెంబర్ 5(జనంసాక్షి):**
డాక్టర్ సర్వేపల్లి రాధక్రిష్ణ జయంతి సందర్భంగాజాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వల్లాల జగన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సునిత, ఉమాదేవి, సుదీష్ణ, శిజూష్ట్రబ జూలపెల్లి నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన పిట్టల లచ్చయ్య , వడకాపూర్ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు దూస రమేష్ , అరుణ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ సర్వేపల్లి రాధక్రిష్ణ చెప్పిన పలుకులు తల్లీతండ్రులే మనకు మొదటి గురువులని...విద్యానేర్పిన గురువులు వారితో సమానమని వారు నేర్పిన పాటాలు వల్ల మనం అన్ని రంగాలలో ముందుంజలో ఉంటున్నమని కొనియాడారు.మార్చలేని గతాన్ని గురించి ఆలోచించకుండా చేతిలో ఉన్న భవిష్యత్తును శ్రమించాలని కొనియాడారు.ఈ కార్యక్రమం లో లయన్స్ క్లబ్ జిల్లా జాయింట్ ట్రెజరర్ కొల్లూరు జితేందర్ సెక్రటరీ దూస రాము, కోశాధికారి సిరిపురం రాజు, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ సెక్రటరీ వల్లాల క్రిష్ణహరి, కోశాధికారి కొల్లూరి ఆనందం ,డిస్ట్రిక్ట్ మైక్రో మెంర్స్ తొడుపునూరి సత్యనారాయణ, నలుమాచు సుధాకర్,చింతల రవి, కోడూరి క్రిష్ణమూర్తి, దూస కైలాసపతి తదితరులు పాల్గొన్నారు.




## బ్లూ బెల్స్ లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం



**పిట్లం సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని బ్లూ బెల్స్ హై స్కూల్ లో గురుపూజోత్సవం కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ ఒక సామాన్య ఉపాధ్యాయునిగా జీవితాన్ని ఆరంభించి దేశానికి అత్యంత పదవులు అయినా రాష్ట్రపతిగా, ఉప రాష్ట్రపతిగా సేవలందించి అందరి మన్ననలు పొందారని ఆయన అన్నారు. అందువల్లే ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5వ తేదీన సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల బోధనలే నిరంతర ప్రేరణ

### కామారెడ్డి మున్సిపల్ చైర్పర్సన్ ఇప్ప ఉమారాణి

ముగ్గురు గజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ముగ్గురు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, 27 మంది స్కూల్ అసిస్టెంట్లు, 25 మంది ఎస్జీటీలు, ఒక మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు, ఒక కేజీబీవీ ప్రత్యేక అధికారికి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలను అందజేశారు.జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు జిల్లాలో సమర్థవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు మరింత కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, ప్రతి నెల ఒకటో తేదీన ఉపాధ్యాయులకు జీతాలు అందేలా ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ మాట్లాడుతూ డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి అందించిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఏసీజీఈ బలరాం, డీసీఈబీ కార్యదర్శి లింగం, విద్యాశాఖ సమన్వయకర్తలు, ఎంఈఓలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి కోసమే బిఆర్ఎస్ నాయకుల ఆరాటం

**◆ప్రజా సంక్షేమంపై మరింత నిబద్ధతతో ముందుకు వెళ్తాం**

**◆మాజీ డిసిసి అధ్యక్షులు ఎన్ డి సీసి కార్పొరేషన్ చేర్మెన్ మానాల మోహన్ రెడ్డి**

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 జనంసాక్షి** ఉనికిని కాపాడుకోవడం కోసమే బిఆర్ఎస్ నాయకులు ఆరాటం చెందుతున్నారని ప్రజా సంక్షేమంపై మరింత నిబద్ధత ముందుకు వెళుతున్నామని మాజీ డిసిసి అధ్యక్షులు ఎన్డీసీసీ కార్పొరేషన్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంలో జిల్లాకు అభివృద్ధిలో గాని సంక్షేమంలో గాని పెద్ద పీట వేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా ప్రజల పక్షాన అభినందనలు తెలియజేశారు ఒకటవ తేదీ నుండి జిల్లాలో బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యేలు ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం పై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని , బిఆర్ఎస్ పార్టీ నాయకులైన ప్రశాంత్ రెడ్డి, గోవర్ధన్, జీవన్ రెడ్డి, బిగల గణేష్ గుప్త కొన్ని విషయాలకు సమాధానం చెప్పాలని మానాల మోహన్ రెడ్డి బహిరంగంగా సవాల్ విసిరారు. బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏం లేదు అని అంటున్నాడని గతంలో బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు మీరు ఇచ్చిన వాగ్దానాలు ఎన్ని ప్రజలకు అందించినవి ఎన్ని, అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాత అమలు చేసిన వాగ్దానాలు ఎన్ని అనే విషయాలపై చర్చకు మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే పలుమార్లు చెప్పడం జరిగిందని అన్నారు. మరోపక్క గోవర్ధన్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలనీ, వేరే పార్టీ ఎమ్మెల్యేలను ఎందుకు తీసుకున్నారని మాట్లాడుతున్నాడని గతంలో కేసీఆర్ పదులకొద్దీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను టిఆర్ఎస్లోకి తీసుకున్నప్పుడు ఎందుకు మాట్లాడలేదు అని ప్రశ్నించారు. గతంలో మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు ఏం చేశారు మేము అధికారంలోకి వచ్చాక ఏం చేశాము అనే విషయంపై చర్చకు సిద్ధంగా ఉన్నామన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తాము అని చెప్పి ఇవ్వలేదు అని, ఇంటికి ఒక ఉద్యోగం ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వలేదు చెప్పాల్సిన బాధ్యత ప్రశాంత్ రెడ్డి పైన ఉంది అని ,అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల జీవన ప్రమాణాలను మార్చేసిందని మాట్లాడుతున్నాడని కానీ నిజానికి రైతుల పేరుతో రాష్ట్రాన్ని దోచుకున్నది బిఆర్ఎస్ నాయకులు అని లక్షల కోట్ల రూపాయలతో కాళేశ్వరం నిర్మించి దానిలో అవినీతికి పాల్పడ్డది




నిజం కాదా అని, కాళేశ్వరం నుండి నీరు తీసుకోకుండా జిల్లాలో రాష్ట్రంలో పంటలు పండిస్తున్నప్పుడు దానిని నిర్మించి లక్షల కోట్లు వృధా చేయడం ఎందుకు అని మానాల మోహన్ రెడ్డి ప్రశాంత్ రెడ్డిని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలోని ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం అందించామని,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించమని,500 రూపాయలకే వంట గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచడం జరిగిందని,ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని,60 వేల ఉద్యోగాలు యువకులకు ఇచ్చామని, రైతాంగానికి రైతు రుణమాఫీ చేశామని,సన్నవాడ్లకు క్వింటాలుకు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, గతంలో పది సంవత్సరాలలో ఎన్నడు ఇవ్వని విధంగా అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు పంపిణీ చేస్తూ రేషన్ షాపుల్లో సన్న బియ్యం ఇస్తున్నామని, అదేవిధంగా జిల్లాకు 600 కోట్లతో మూడు ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ మంజూరు చేశామని,జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాల,వ్యవసాయ కళాశాల తీసుకువచమని మానాల మోహన్ రెడ్డి అన్నారు. నిన్న ప్రశాంత్ రెడ్డి వంటావార్పు కార్యక్రమంలో మహిళల గురించి మాట్లాడుతున్నాడని గతంలో మహిళలకు ఇచ్చిన రుణాలపై వడ్డీలు కూడా మాఫీ చేయలేదు అని కానీ మేము ప్రస్తుతం మహిళలకు వడ్డీ లేని రుణాలను ఇస్తున్నామని అన్నారు. మేము ఇచ్చిన హామీలలో మిగిలిన వాటినీ నెరవేర్చడానికి ఇంకా రెండు సంవత్సరాలు సమయం ఉంది అని ఆ సమయంలో వాటిని పూర్తి చేస్తామని తెలిపారు ఇప్పటికైనా బి.ఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారం చేయడం మానుకోవాలని ప్రభగండ కాకుండా ఫలితాలు కావాలంటే చర్చకు రావాలని మానాల మోహన్ రెడ్డి సవాల్ విసిరారు. కవిత నిజామాబాద్ కు వచ్చి ప్రశాంత్ రెడ్డి, జీవన్ రెడ్డి, గోవర్ధన్, గణేష్ గుప్తా గతంలో రాష్ట్రాన్ని దోచుకున్నారు ,
అని 2014లో మీ అఫిడవిట్ తీయండి, 2023లో అఫిడవిట్ తీయండి మీ ఆస్తుల లెక్కలు చెప్పండి అని కవిత మాట్లాడినప్పటికీ ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకుడు ఎవ్వరు ఆమెకు వ్యతిరేకంగా మాట్లాడలేదు అని ఎందుకంటే గతంలో మీరందరూ కలిసి రాష్ట్రాన్ని దోచుకున్నారు అని మీరు మాట్లాడితే మీ చిట్టా మొత్తం కవిత బయట పెడుతుందని భయంతోనే కవితకు వ్యతిరేకంగా ఎవరు మాట్లాడలేదు అని, దీని ద్వారా బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యేలు దోచుకున్నారు అని స్పష్టంగా అర్థం అవుతుంది అని మానాల మోహన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలన లో ఎక్కడ ప్రజలు బిఆర్ఎస్ ను మర్చిపోతారు అని వారి ఉనికిని కాపాడుకోవడానికి బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రయత్నం ఈ నిరసన కార్యక్రమాలు అని ఆయన అన్నారు. రాహుల్ గాంధీ మార్గదర్శకంలో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో, ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి గారు, ఎమ్మెల్యే భూపతి రెడ్డి ఆధ్వర్యంలో అందరూ కలిసి జిల్లాను అభివృద్ధిలో సంక్షేమంలో ముందుకు తీసుకు వెళ్తున్నారు అని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వంతో కలిసి ప్రభుత్వానికి సూచనలు సలహాలు ఇవ్వాలని అంతేగాని ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే 2023లో మీకు బుద్ధి చెప్పిన విధంగానే 2028 లో కూడా ప్రజలు మీకు తగిన బుద్ధి చెప్తారని కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న ప్రజా పాలనలో మరింత అభివృద్ధి సంక్షేమం ప్రజలకు అందిస్తూ ముందుకు వెళతామని మానాల మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్,జెండా గుడి ఛైర్మన్ లవంగ ప్రమోద్,కార్పొరేటర్ మనోహర్,మాజీ చందూర్ వైస్ ఎంపీపీ దాదాపు,కౌశిక్, శివ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## గణేష్ ఉత్సవాలపై శాంతి కమిటీ సమావేశం

**పిట్లం సెప్టెంబర్ 05 (జనం సాక్షి)**
పిట్లం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో శనివారం రోజున గణేశ్ ఉత్సవాల నిర్వహణపై ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణం లో నిర్వహించేందుకు బాన్సువాడ సిఐ తిరుపతయ్య స్థానిక ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ తిరుపతయ్య మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలను శాంతియుతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా నిర్వహించాలని నిర్వాహకులకు సూచించారు. గణేష్ మండపాల ఏర్పాటు, మైకులు, సౌండ్ సిస్టం వినియోగం ఊరేగింపు ట్రాఫిక్ నియంత్రణ మరియు నిమజ్జనం తదితర అంశాలలో పోలీసుల సూచనల, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. అలాగే భక్తులు ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎలాంటి సమస్య తలెత్తిన వెంటనే పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రజలందరూ పోలీస్ శాఖకు సహకరిస్తూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, శాంతియుతంగా, సోదర భావంతో జరుపుకోవాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కుమ్మరి చంద్రశేఖర్, మండలంలోని వివిధ గ్రామాల పెద్దలు, ప్రజాప్రతినిధులు, గణేష్ మండపాల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.



## విద్యారంగంలో విశిష్ట సేవలు..
## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా దంపతులు

**విద్యార్థుల భవిష్యత్‌కు బాటలు వేస్తూ.. ఉత్తమ సేవలకు అరుదైన గుర్తింపు**
**సదాశివనగర్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
ఉపాధ్యాయ వృత్తికి అంకితభావంతో సేవలందిస్తూ, విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన ఉపాధ్యాయ దంపతులకు జిల్లా స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా దంపతులు ఎంపిక కావడం పట్ల విద్యా వర్గాలు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
సదాశివనగర్ మండలంలోని ఓఖఖూ ధర్మారావుపేట పాఠశాలకు చెందిన పోగుల మధు కృష్ణ, గాంధారి మండలంలోని ఓఖఖూ దుర్గనగర్ పాఠశాలకు చెందిన ముత్యాల సుజాత జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారు. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు ఉపాధ్యాయులు ఒకేసారి జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం విశేషంగా నిలిచింది.
విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంపొందించడంతో పాటు, వారిలో క్రమశిక్షణ, సృజనాత్మకత, సామాజిక బాధ్యత వంటి విలువలను పెంపొందించేందుకు వీరు చేస్తున్న కృషికి ఈ గుర్తింపు లభించింది. విద్యార్థుల ప్రతిభను వెలికితీస్తూ, పాఠశాలల అభివృద్ధిలోనూ చురుకైన పాత్ర పోషిస్తూ తమ వృత్తి పట్ల అంకితభావాన్ని చాటుకున్నారు.
ఉపాధ్యాయులుగా ఇద్దరూ జిల్లా స్థాయి పురస్కారానికి ఎంపిక కావడం పట్ల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులు ధర్మారావుపేట, దుర్గనగర్ గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, అభినందనలు తెలిపారు.



## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**పిట్లం సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**



పిట్లం మండల కేంద్రంలోని గడి హనుమాన్ మందిర్ దగ్గర శుక్రవారం రోజున శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు సంఘం అధ్యక్షులు గొల్ల అంజయ్య తెలిపారు. ముఖ్య అతిథిగా స్థానిక ఎస్ ఐ ఆంజనేయులు హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. సాయంత్రం నుండి పూజలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తుల హరినామ సంకీర్తనలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది అనంతరం స్వామివారికి ఉయ్యాల సేవ, నైవేద్యాలు, ఉట్టి కొట్టడం, సంస్కృత కార్యక్రమాలు నిర్వహించినట్లు సంఘం సభ్యులు తెలిపారు. చిన్నారుల వేషధారణ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో భక్తులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం..

**ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం: ఎంపీడీవో**

**పెద్ద కొడప్గల్ సెప్టెంబర్ 05 (జనంసాక్షి):**



విద్యార్థుల జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పెద్ద కొడప్గల్ ఎంపీడీవో బీఆర్ అభినవ్ చందర్, ఎంఈఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను క్రమశిక్షణతో అత్యుత్తమ జీవితం వైపు నడిపించే బాధ్యత గురువులదన్నారు. అటువంటి గురువుల సేవలకు వెలకట్టలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్పిలు ఉన్నారు.

# కామారెడ్డిలో కదం తొక్కిన యువత.. విద్యార్థులు

### పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలి: బీఆర్ఎస్ డిమాండ్

### కామారెడ్డిలో యువత, విద్యార్థుల భారీ నిరసన

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో విద్యార్థులు, యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమానికి కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ ఆధ్వర్యం వహించగా, పార్టీ యువనాయకుడు గంప శశాంక్ నేతృత్వంలో బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అదే





విధంగా ఎన్నికల సమయంలో ప్రకటించిన యూత్ డిక్లరేషన్‌ను పూర్తి స్థాయి లో అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ యువత, విద్యార్థులు తమ నిరసనను వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సుమారు 3,000 మంది విద్యార్థులు, యువకులు పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను ఆలస్యం చేయకుండా విడుదల చేయాలని, యువతకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. కామారెడ్డిలో పెద్ద ఎత్తున జరిగిన ఈ నిరసన కార్యక్రమంతో బీఆర్ఎస్ యువజన, విద్యార్థి విభాగాలు తమ బలాన్ని ప్రదర్శించాయి. విద్యార్థులు, యువత సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులోనూ ఉద్యమాలను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.

# పారదర్శకంగా సార్ 2026 ఓటర్ల జాబితా సవరణ చేపట్టాలి

### అర్హత కలిగిన ప్రతి ఓటరు జాబితాలో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలి: అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి

**కామరెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**
కామారెడ్డి పట్టణంలో ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (సార్ – 2026) ప్రక్రియను ఎన్నికల నిబంధనల ప్రకారం పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్.వై. గిరి అధికారులను ఆదేశించారు. శనివారం కామారెడ్డి పురపాలక సంఘం పరిధిలోని పోలింగ్ కేంద్రం నంబర్ 262 వద్ద జరుగుతున్న సార్ –2026 కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పరిశీలించిన ఆయన, అర్హత కలిగిన ప్రతి ఓటరు పేరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఓటర్ల వివరాల్లో అవసరమైన సవరణలు, మార్పులు, చేర్పులు, తొలగింపులు ఎన్నికల నిబంధనల మేరకు చేపట్టాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, ఎలాంటి లోపాలకు తావులేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రవి తేజ, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ టి. పర్వతాలు, సూపర్‌వైజర్ అధికారులు, వార్డు అధికారులు, ః బీూలు, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# కిరాణా దుకాణంలో చోరీ..

### మహిళా నిందితురాలు అరెస్ట్–చోరీ సొత్తు స్వాధీనం..

### కేసును చాకచక్యంగా చేదించిన సదాశివనగర్ పోలీసులు

**సదాశివనగర్, సెప్టెంబర్5 (జనంసాక్షి):**
కిరాణా దుకాణం తాళం పగులగొట్టి సరుకులు, నగదు చోరీ చేసిన కేసును సదాశివనగర్ పోలీసులు చాకచక్యంగా ఛేదించారు. సదాశివ నగర్ మండలం కుప్రియాల్ గ్రామానికి చెందిన సమాల గంగామణి అలియాస్ మానెవ్వ (42)ను అరెస్ట్ చేసి, ఆమె వద్ద నుంచి చోరీకి గురైన కిరాణా సామగ్రితో పాటు రూ.1,000 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై పుష్ప రాజ్ తెలిపారు .పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కుప్రియాల్ గ్రామానికి చెందిన కిరాణా వ్యాపారి చౌకి రామచంద్రం (63) ఆగస్టు 31న సాయంత్రం తన దుకాణానికి తాళం వేసి కుటుంబనీ కార్యక్రమానికి వెళ్లారు. సెప్టెంబర్ 3న ఉదయం తిరిగి వచ్చి చూడగా దుకాణం తాళం పగులగొట్టి ఉండటంతో పాటు సరుకులు, నగదు చోరీకి గురైనట్లు గుర్తించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు సీసీ కెమెరా ఫుటేజీ, సాంకేతిక ఆధారాలు, స్థానిక సమాచారాన్ని సమన్వయం చేసుకుని దర్యాప్తు కొనసాగించారు. ఈ క్రమంలో సెప్టెంబర్ 5న అందిన విశ్వసనీయ సమాచారంతో గంగామణిని మహిళా పోలీస్ సిబ్బంది సహకారంతో అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో దుకాణం తాళం పగులగొట్టి చక్కెర, సబ్బులు, డిటర్జెంట్లు, కొబ్బరి నూనె, కాల్గేట్ తదితర కిరాణా సామగ్రితో పాటు నగదును చోరీ చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితురాలిని అరెస్ట్ చేసి కామారెడ్డి అదనపు జూనియర్ సివిల్ జడ్జి, జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరిచేందుకు చర్యలు చేపట్టారు. కేసును సమర్థవంతంగా ఛేదించిన సదాశివనగర్ ఎస్ఐ పుష్పరాజ్, పోలీస్ సిబ్బందిని ఎల్లారెడ్డి డీఎస్పీ అభినందించారు.

**భద్రతపై పోలీసుల సూచనలు**
దుకాణాలు, ఇళ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో ప్రజలు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు.

# ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించవద్దు

### డీజే నిర్వాహకులకు నార్త్ రూరల్ సిఐ శ్రీనివాస్ టౌన్ 5 ఎస్ హెచ్ ఓ సునీల్ హెచ్చరిక

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 జనంసాక్షి :**
నిజామాబాద్ నగరం టౌన్–5 పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు,విధించిన షరతులను తప్పనిసరిగా పాటించాలని నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్ మరియు టౌన్–5 ఎస్ హెచ్ ఓ సునీల్ సూచించారు. ఈ సందర్భంగా టౌన్–5 పోలీస్ స్టేషన్ పరిధిలో డీజే నిర్వాహకులుగా ఉన్న తరుణ్, అరవింద్,సాయి,రంజిత్,ఆదిత్య లను ఎస్ హెచ్ ఓ బైండోవర్ చేశారు. ప్రభుత్వం విధించిన నిబంధనలు, షరతులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా డీజే లను వినియోగించరాదని ఎస్ హెచ్ ఓ వారికి స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# కాంగ్రెస్ వైఫల్యాలపై నిజామాబాద్‌లో బీఆర్ఎస్ సమరభేరి

### ○అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ ఆధ్వర్యంలో వెయ్యి బైక్‌లతో భారీ ర్యాలీ..

### ○ఎన్నికల హామీలను విస్మరించి ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.,

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 05 జనంసాక్షి :** ప్రజా సమస్యలపై పోరాటాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ బీఆర్ఎస్ శ్రేణులు సమరభేరి మోగించారు. నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత బిగాల గణేష్ గుప్తా ఆధ్వర్యంలో శనివారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ప్రజా పోరాటంలో భాగంగా జరిగిన ఈ ప్రదర్శనకు యువత మరియు పార్టీ కార్యకర్తల నుంచి అపూర్వ స్పందన లభించింది. వెయ్యికి పైగా బైక్‌లతో బీఆర్ఎస్ శ్రేణులు ఉత్సాహంగా కదిలివచ్చారు. పాత కలెక్టర్ గ్రౌండ్ నుంచి ప్రారంభమైన ఈ బైక్ ర్యాలీ పూలాంగ్ ఎక్స్ రోడ్, వర్ని ఎక్స్ రోడ్, ఖిల్లా ఎక్స్ రోడ్, పవన్ టాకీస్ రోడ్, నెహ్రూ పార్క్, బస్ స్టాండ్ మీదుగా సాగి తిరిగి పాత కలెక్టర్ గ్రౌండ్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా అర్బన్ మాజీ ఎమ్మెల్యే బిగాల గణేష్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు, నాలుగు వందల ఇరవై హామీలిచ్చి ప్రజలను తీవ్రంగా మోసం చేసిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలన అట్టర్ ఫ్లాప్‌గా మారిందని, రోజు రోజుకూ ప్రజా సమస్యలు తీవ్రమవుతున్నాయని ఆయన విమర్శించారు. ప్రభుత్వానికి కొంత సమయం ఇద్దామనే ఉద్దేశంతో కేసీఆర్ వేచి చూశారని, అయితే ప్రజా సమస్యలు పెరిగి పోతుండటంతో పోరాట బాట పట్టక తప్పలేదన్నారు. మహిళలు, రైతులు, నిరుద్యోగుల తరఫున బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తోందని స్పష్టం చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ వంటి హామీల అమలులో ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని ధ్వజమెత్తారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వం వెంటనే స్పష్టమైన భరోసా కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు నేడు కాంగ్రెస్ పాలనతో పోల్చి చూస్తున్నారని, రానున్న రోజుల్లో తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావడం, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారెంటీలు, పెండింగ్ హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ మాజీ మేయర్ దండు నీతు కిరణ్ శేఖర్, నగర అధ్యక్షుడు సిర్ప రాజు, మాజీ నూడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, సత్య ప్రకాష్, సుజిత్ సింగ్, నవీద్ ఇక్బాల్, జగత్ రెడ్డిలతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది

**భిక్కనూరు సెప్టెంబర్ 05 (జనం సాక్షి):**
ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా భిక్కనూరు పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పలు కార్యక్రమాలు నిర్వహించారు, ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి రాజగంగారెడ్డి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుంది అన్న భావనకు ఉపాధ్యాయుడే కేంద్ర బిందువు,ఒక విద్యార్థి చేతిలోని పుస్తకాన్ని తెరిచేది ఉపాధ్యాయుడే.. కానీ అతని ఆలోచనలకు రెక్కలు తొడిగేది కూడా ఉపాధ్యాయుడే,నేడు విద్యార్థులకు కృత్రిమ మేధస్సు డిజిటల్ తరగతులు ఆన్లైన్ విద్య కొత్త అవకాశాలను అందిస్తున్నాయి అయితే సమాచారం ఇవ్వగలిగేది సాంకేతికత కావచ్చు... ఆ సమాచారాన్ని ఎలా ఉపయోగించాలో నేర్పేది మాత్రం గురువే. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు, సమాజ స్థాపనలో ఉపాధ్యాయుల పాత్ర అనే అంశంపై నిర్వహించిన ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు, ఈ క్రమంలో శ్రీరామ్ వెంకటేష్ మాట్లాడుతూ సమాజంలో సేవాభావం, ఆత్మీయత ఇతరుల పట్ల గౌరవం ఉపాధ్యాయులు బోధించిన విలువలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు, ఉపాధ్యాయుల సేవలను గుర్తు చేసుకుంటూ వారి పట్ల ఉన్న గౌరవంతో ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు,పోటీలో ప్రతిభ కనబరిచిన స్వాతి విజ్ఞాన్ లావణ్య శ్రావణిలకు బహుమతులు అందజేశారు, ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రఘు, రమణయ్య,రవి కిరణ్, మాధవి,రామలక్ష్మి, శ్వేత లక్ష్మి, పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయులను సన్మానించిన సర్పంచ్



**గంగాధర సెప్టెంబర్ 06 (జనంసాక్షి) :** మండలం లోని ఆచంపల్లి గ్రామంలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో గ్రామ సర్పంచి ఆరే తేజశ్రీ రాజశేఖర్ ఉపాధ్యాయుల బృందాన్ని ఘనంగా సన్మానించారు. మరియు మండలంలోని ఆయా గ్రామా లలోని పాఠశాలలో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ ఏలే స్వప్న మరియు ఉప సర్పంచ్ జక్కుల అనూష శ్రీనివాస్ మరియు వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రుద్రంగి మండల కేంద్రంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



**రుద్రంగి, సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**
ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రుద్రంగి మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు.స్థానికంగా ఉన్న అధ్యాపకులను, ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సత్కరించి వారి సేవలను కొనియాడారు.భారతరత్న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని ప్రతి ఏటా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామని,సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసేది ఉపాధ్యాయులేనని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రుద్రంగి లయన్స్ క్లబ్ సభ్యులు బండి యాదగిరి, తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, గడప రఘుపతిరావు, తీగల శశిధర్ రావు, పుట్కపు మహేష్, గౌడికర్ హీరోజీ తదితరులు పాల్గొన్నారు.

## వేయి రోజుల కాంగ్రెస్ పాలనలో ప్రజా సంక్షేమానికి పెద్దపీట జువ్వాడి నర్సింగ్ రావు



**మల్లాపూర్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వేయి రోజుల పాలనను పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగ్ రావు, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య . కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అణగారిన వర్గాల కొరకు అభివృద్ధి పనులు సంక్షేమ పథకాలు రేషన్ కార్డులు వంటి కార్యక్రమాలు ఎన్నో చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలకు ఎల్లవేళలా సేవ చేస్తూ ఉంటుందని కృష్ణారావు అన్నారు. అనంతరం జగిత్యాల జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న జువ్వాడి నర్సింగ్ రావు, ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో, సంతోషంగా మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు ఉప సర్పంచ్లు వార్డ్ నెంబర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 (జనం సాక్షి):** జిల్లా కేంద్రంలోని 6వ వార్డు పరిధిలోని సరంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంటి లబ్ధిదారు మామిళ్ల అనసూయ ముత్యంను అభినందించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను సాకారం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రధాన లక్ష్యమని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. సొంతింటిని నిర్మించుకున్న లబ్ధిదారుల కుటుంబాల్లో ఎల్లప్పుడూ సంతోషం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ నిట్టు గంగాధర్, నాయకులు రాకేష్, గోపి, లింగం, నాగరాజు, శ్రీనివాస్, ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు మామిళ్ల అనసూయ ముత్యం, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి ఉపాధ్యాయులను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కారం

**కథలాపూర్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**
లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో కథలాపూర్ మండలంలోని ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న ఉపాధ్యాయులు మధు కుమార్ సాయి రెడ్డి శ్రీనివాస్ రవికుమార్ శ్రీనివాస్, ఘనంగా సత్కరించడం జరిగింది. మరియు మండలస్థాయి ఉపాధ్యాయులైన పరమేశ్వర్ అంబటి రవి రమేష్, చంద్రశేఖర్ లను సత్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జావీడి ప్రతాపరెడ్డి ట్రెజరీ సంతోష్ రెడ్డి నాగ భూమయ్య తాళ్లపల్లి సతీష్ గౌడ్ మిట్టపల్లి గంగారెడ్డి రెక్కల సంజీవరెడ్డి, మేడిపల్లి రాజారెడ్డి పాల్గొనడం జరిగింది.



## ఉపాధ్యాయుల సేవలు సమాజ నిర్మాణంలో కీలకం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 (జనంసాక్షి )**
కామారెడ్డి జిల్లా కేంద్రంలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన జిల్లా స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు విద్యాబోధనతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మంచి ఉపాధ్యాయులు విద్యార్థుల జీవితానికి మార్గదర్శకులుగా నిలుస్తారని పేర్కొన్నారు. భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యారంగానికి చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, డీఈఓ మల్లికార్జున్, ఎంఈఓలు యూసుఫ్, బలరామ్, శ్రీధర్, లింగం, వేణు శర్మ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## రుద్రారం వాసికి ప్రశంస పత్రం




**ఎల్లారెడ్డి సెప్టెంబర్ 05 జనంసాక్షి:** ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా నేను సైతం రచయితల సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయ ఆదర్శ గురువు అను అంశంపై కవిత పోట ీలలో ఎల్లారెడ్డి మండలం రుద్రారం గ్రామానికి చెందిన కవి సింగీతం సంతోష్ కుమార్ ప్రతిభ కనబర్చినందుకు గాను ఆన్ లైన్ ద్వారా ప్రశంసా పత్రం అందుకున్నట్లు సంతోష్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,కవులు,కళాకారులు, అభిమానులు అభినందనలు తెలిపారు.

# ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ పకడ్బందీగా పూర్తి చేయాలి

### 12 రకాల గుర్తింపు కార్డుల్లో ఏదైనా ఒకటి తీసుకోవాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

### ఎస్ఐఆర్ లో భాగంగా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లిలో రాజకీయ పార్టీలతో సమావేశానికి హాజరైన కలెక్టర్



**వేములవాడ రూరల్, సెప్టెంబర్ -05(జనంసాక్షి):** ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ ) ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్ )లో భాగంగా వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలో బీ ఎల్ ఏలతో నిర్వహించిన సమావేశానికి శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లు ఎందరు ఉన్నారని? నూతన ఓటర్లు ఎందరు దరఖాస్తు చేసుకున్నారో ఆరా తీశారు. మండలం మొత్తం 1,217 మంది నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు నోటీసులు జారీ చేశామని అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కింద ఆయా ఓటర్లకు బూత్ లెవల్ అధికారి(బీ ఎల్ ఓ) ఎన్నికల సంఘం గుర్తించిన 12 రకాల గుర్తింపు కార్డులో ఏదైనా ఒకటి తీసుకోవాలని తెలిపారు.ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. తహ సీల్దార్లు, బీఎల్ఓ సూపర్ వైజర్లు అన్ని గ్రామాల్లో . ప్రత్యేక ఓటర్ సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో ఈ నెల 06.09.2026 (ఆదివారం) అలాగే ఈ నెల 12.09.2026 (శనివారం), 13.09.2026 (ఆదివారం) లలో ఓటరు నమోదు ప్రత్యేక ప్రచార కార్యక్రమము నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఓటరు నమోదు అధికారుల (ఈఆర్ఓ/ ఏఈఆర్ఓ) కార్యాలయాల్లో క్లెయిమ్‌లు, అభ్యంతరాలతో పాటు, ఫారం-6, ఫారం-7, ఫారం-8 ద్వారా తమ క్లెయిమ్‌లు కూడా సమర్పిం చవచ్చని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.

**ప్రణాళిక ప్రకారం చదవాలి**

విద్యార్థులు ప్రణాళిక ప్రకారం చదవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. వార్షిక పరీక్షలకు ఇప్పటి నుంచే ఒక ప్రణాళిక ప్రకారం చదవాలని తెలిపారు. చదవడంతో పాటు రాయడం కూడా ముఖ్యమని స్పష్టం చేశారు. ప్రతి రోజూ తరగతికి హాజరు కావాలని, ప్రతి పాఠ్యాంశాన్ని శ్రద్ధగా చదవాలని సూచించారు. ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి కీలకమని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్పష్టం చేశారు.సమావేశంలో ఆర్డీవో కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ అబూ బాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన, పరిశోధనలో ప్రతిభ..

## డా. పడాల తిరుపతికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 05, ( జనంసాక్షి)** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యా రంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల బోటనీ విభాగం సహాయ ఆచార్యుడు డా. పడాల తిరుపతికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు?2026 లభించింది. వికారాబాద్ జిల్లా కొడంగల్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి యోగితా రానా, కళాశాల విద్య కమిషనర్ దేవసేన చేతుల మీదుగా ఆయన పురస్కారాన్ని అందుకున్నారు.
బోధన, పరిశోధన, విద్యార్థులకు మార్గదర్శకత్వం, పర్యావరణ పరిరక్షణ, జీవ వైవిధ్య సంరక్షణ, సామాజిక సేవలో ఆయన అందిస్తున్న విశేష సేవలను గుర్తించి ఈ అవార్డుకు ఎంపిక చేశారు.
డా. తిరుపతి 22 ఏళ్లుగా బోధనా రంగంలో, 17 ఏళ్లుగా పరిశోధనా రంగంలో సేవలందిస్తున్నారు. వృక్షశాస్త్రం, జీవ వైవిధ్యం, జీవ సాంకేతిక విజ్ఞానం, పర్యావరణ శాస్త్రం, ఔషధ మొక్కలు, మొక్కల సంరక్షణ తదితర అంశాలపై పరిశోధనలు నిర్వహిస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఇప్పటివరకు 11 పుస్తకాలను ప్రచురించారు. విద్యార్థుల ఉన్నత విద్య, పోటీ పరీక్షల విజయానికి ఉచిత ఆన్‌లైన్ వృక్షశాస్త్ర శిక్షణ అందిస్తూ అనేక మంది విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించేందుకు మార్గదర్శకత్వం వహించారు. అలాగే బొటానికల్, ఔషధ మొక్కల తోటల అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, హరితహారం, పర్యావరణ అవగాహన కార్యక్రమాలు, జాతీయ సేవా పథకం ద్వారా రక్తదాన శిబిరాలు, వివిధ సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారు.
ఈ సందర్భంగా బోటనీ విభాగాధిపతి, కళాశాల పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ తిరుకొవెల శ్రీనివాస్, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ డా. పడాల తిరుపతిని అభినందించారు. ఆయనకు రాష్ట్ర స్థాయి పురస్కారం లభించడం కళాశాలకు, కరీంనగర్ జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా. కడారు సురేందర్‌రెడ్డి కూడా ఆయనను అభినందించారు. ఇప్పటికే జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు?2023, ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు, ఉత్తమ జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి అవార్డు?2025 తదితర గౌరవాలు అందుకున్న డా. పడాల తిరుపతికి తాజాగా రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించడంపై కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, విద్యావేత్తలు, శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.




## అధ్యాపక బృందానికి లైన్స్ క్లబ్ సన్మానం

**కమాన్‌పూర్, సెప్టెంబర్ 5, (జనంసాక్షి):** జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని కమాన్‌పూర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం కమాన్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపక బృందాన్ని ఘనంగా సత్కరించారు. అధ్యాపకులను శాలువాలతో సన్మానించి ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇన్‌చార్జి ప్రిన్సిపల్ రమేష్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్ విద్యార్థులకు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జీవితం, విద్యారంగానికి ఆయన చేసిన సేవలను వివరించారు. రాధాకృష్ణన్ గొప్ప తత్వవేత్త, విద్యావేత్తగా దేశానికి విశిష్ట సేవలందించారని తెలిపారు. భారత తొలి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా బాధ్యతలు నిర్వహించిన ఆయన, విద్యకు సమాజాభివృద్ధిలో అత్యంత ప్రాధాన్యం ఉందని విశ్వసించారని పేర్కొన్నారు. ఆయన జయంతి అయిన సెప్టెంబర్ 5ను ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గురువుల పట్ల సమాజం చూపుతున్న గౌరవానికి ప్రతీక అన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, జ్ఞానాన్వేషణ, నైతిక విలువలను అలవర్చుకుని ఉన్నత లక్ష్యాల వైపు ముందుకు సాగాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రమేష్, లైన్స్ క్లబ్ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శంకర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## రుద్రంగిలో ఓటర్ జాబితా సర్ పనులను పరిశీలించిన ఆర్డీవో

రుద్రంగి, సెప్టెంబర్ 5 (జనం సాక్షి)
రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో జరుగుతున్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న ఓటర్ నమోదు ప్రక్రియను వేములవాడ ఆర్డీవో కుమారి శుక్రవారం పరిశీలించారు. మండల కేంద్రంలోని బూత్ లెవల్ అధికారులు ఇప్పటివరకు ఎన్ని ఫారాలు పంపిణీ చేశారు, ఎన్ని తిరిగి సేకరించారు, పెండింగ్ ఎంత ఉంది అనే వివరాలను తహశీల్దార్, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో కుమారి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు కావాలని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకుల వివరాలను ఫారం-6 ద్వారా తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. డబుల్ ఎంట్రీలు, తప్పులు లేకుండా జాగ్రత్తగా పరిశీలించి జాబితాను పకడ్బందీగా రూపొందించాలని బీఎల్ఓలను ఆదేశించారు. సర్ ప్రక్రియలో ఎటువంటి అలసత్వం వహించవద్దని, 100 శాతం లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పుష్పలత, సర్పంచ్ గడి నారాయణ, అధికారులు, బీఎల్ఓలు, నాయకులు శీలం మీనయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వీణవంక3.వీణవంక మండల ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గా బోయిని విద్యాసాగర్

వీణవంక సెప్టెంబర్5 (జనం సాక్షి)
వీణవంక మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బోయిని విద్యాసాగర్ ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా ఇట్టి నియామక పత్రాన్ని స్వీకరించారు. సందర్భంగా బోయిని విద్యాసాగర్ మాట్లాడుతూ తనకు ఈ పదవి రావడానికి కృషి చేసిన హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఒడితల ప్రణవ్ బాబు, మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి, గంగాడి తిరుపతిరెడ్డి, సర్పంచుల పోరం అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులకు పేరు పేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. పార్టీ తనపై ఉంచిన బాధ్యతను సమర్ధవంతంగా నిర్వహిస్తూ పార్టీ బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు.



## ఒకే పాఠశాలలో చదివిన ఇద్దరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులకు పలువురు ప్రశంసలు



**కథలాపూర్ సెప్టెంబర్ 5 (జనం సాక్షి )**
కథలాపూర్ మండలం లోని 2000 - 2001 విద్య సంవత్సరం కథలాపూర్ జడ్పీ హైస్కూల్లో పదవ తరగతి పూర్తి చేసుకున్న అప్పటి ఫ్రెండ్షిప్ బంధం ప్రస్తుత ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఇద్దరు ప్రభుత్వ జిల్లా స్థాయి ఉపాధ్యాయులుగా ఎంపిక కావడం పట్ల చాలా సంతోషకరమని పాఠశాలలో చదువుకున్న తోటి మిత్రులు యుగేందర్ నక్క రమేష్, శివరాం, నవీన్, శ్రీహరి మహేందర్, రాజు, సర్వర్ లు ఉపాధ్యాయ మిత్రులు రవికుమార్, సాయి రెడ్డి కీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మరియు బొమ్మన గ్రామంలో సర్పంచి సుధాకర్ దుంపేట గ్రామంలో సర్పంచ్ రమేష్ మరియు పోసానిపేట సర్పంచి ఆకుల సుజాత రాజేందర్ పోసానిపేట ప్రధానోపాధ్యాయుడు రవికుమార్ ని పలువురు ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించి సత్కరించడం జరిగింది.

# మండల కేంద్రంలో నూతన కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

“2029లో కాంగ్రెస్ విజయమే లక్ష్యం..
ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి”
“క్రమశిక్షణతో పనిచేసే కార్యకర్తలే కాంగ్రెస్ పార్టీకి బలమైన నాయకులు”
“కలిసికట్టుగా పనిచేస్తే గ్రామస్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం” కటకం మృత్యుంజయం, సంగీతంశ్రీనివాస్, ఉమేష్ రావు

**గంభీరావుపేట, సెప్టెంబర్ 5, జనంసాక్షి:** రాజన్న సిరిసిల్లగంభీరావుపేట మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని శనివారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కటకం మృత్యుంజయం, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమేష్ రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ మాట్లాడుతూ 2029లో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని అన్నారు. బీఆర్ఎస్ తొమ్మిదేళ్ల పాలనపై ప్రజలు విసుగు చెంది కాంగ్రెస్ పార్టీకి అధికారం అప్పగించారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలు, చెబుతున్న మాటల్లో వాస్తవం లేదని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. రాష్ట్ర అధికార ప్రతినిధి ఉమేష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రమశిక్షణతో వ్యవహరించాలని అన్నారు. పార్టీలో క్రమశిక్షణ కలిగిన వారే భవిష్యత్తులో మంచి నాయకులుగా ఎదుగుతారని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన మండల కమిటీ సభ్యులను నాయకులు శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు బాధ్యతగా పనిచేస్తూ పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేయాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గాండ్ల బాలలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మల్యాల రాజ్వీర్, జిల్లా కార్యదర్శి, మండల అధ్యక్షులు నిమ్మల తిరుపతిగౌడ్, వార్డు మెంబర్ అక్కపెల్లి లత, బాలయ్య, ఉపాధ్యక్షులు జోగు సురేష్, ప్రధాన కార్యదర్శి బంగ్ల రాజుగౌడ్, తజుద్దీన్, బాలకృష్ణ, ప్రవీణ్, నరేష్ వర్మ, యార రేణా, రాజుగౌడ్, శ్రీజ, రాజు రెడ్డి, రాజ మల్లయ్య, మోతలత, సోషల్ మీడియా ప్రతినిధి గౌరీశంకర్, దేశెట్టి శేఖర్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## పారిశుద్ధ్య సమస్యలు పరిష్కరించాలి

### సి,పి,ఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ కు వినతి పత్రం.

**సిరిసిల్ల టౌన్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**

సిరిసిల్ల మున్సిపాలిటీలో నూతన పాలకవర్గం ఏర్పడిన నాటి నుండి పూర్తిగా పారిశుధ్య పనులు క్రమబద్ధీకరణగా జరగడంలేదని సిపిఐ పట్టణ కార్యదర్శి పంతం రవి అన్నారు. సిపిఐ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పంతం రవి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వార్డులలో పరిశీలించాల్సిన నూతన కౌన్సిలర్లు కూడా గత ఎన్నికల్లో పోగొట్టుకున్న డబ్బులను రాబట్టుకునే ప్రయత్నాలు చేస్తూ ఉన్నారే తప్ప పారిశుధ్య పనులపై దృష్టి కేంద్రీకరించడం లేదని, కొన్ని వార్డులలో 15 రోజులకు ఒకసారి కూడా డ్రైనేజీ క్లీనర్ రాకపోవడం వల్ల డ్రైనేజీలు దుర్గంధంగా మారడం జరుగుతుందన్నారు. అదే క్రమంలో ఫాగింగ్ యంత్రాలను మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యం వహించడంతో ఫాగింగ్ యంత్రాలు పని చేయకపోవడం ద్వారా ప్రధానంగా కార్మిక వాడల ప్రజలు విజృంభిస్తున్న దోమల బారిన పడి అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇప్పటికే కార్మికవాడలోని ప్రతి ఇంట్లో ఒకరు లేదా ఇద్దరు వైరల్ ఫీవర్స్ బారినపడి తీవ్రమైన ఇబ్బందులకు గురి అవుతున్నారన్నారు. వాస్తవానికి మున్సిపల్ సిబ్బందిని పెంచుకోకుండా సుమారు 250 నుండి 300 మందితో పని చేయించాల్సిన అవసరం ఉండగా 125 మందితోనే తూతూ మంత్రంగా పనులు చేయిస్తున్నారని, ఇప్పటికైనా నూతన పాలకవర్గం క్షేత్రస్థాయిలో డ్రైనేజీ వ్యవస్థ పై, పారిశుద్ధ్య వ్యవస్థ పై దృష్టి కేంద్రీకరించాలని అదే క్రమంలో ఫాగింగ్ యంత్రాలను వాడే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రధానంగా మున్సిపల్ సిబ్బందిని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకర్గ బాధ్యులు గుంటి వేణు, సోమ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన ఎస్జీఎఫ్ క్రీడా పోటీలు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 5( జనం సాక్షి)**

ముస్తాబాద్ మండలంలో జడ్పీహెచ్ఎస్ నామాపూర్ నందు మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు క్రీడ పోటీ నిర్వహించడం జరిగింది. అని మండల విద్యాధికారి అంబటి రవీందర్ తెలిపారు .నేడు గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేయడం జరిగింది ఇట్టి బహుమతుల ప్రదాత ఎల్ల బాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు . విద్యార్థులు క్రీడల్లో చాలా ఆసక్తి కనబరిచినారు బాలురలో కబడ్డీ వాలీబాల్ లో మొదటి స్థానం గురుకుల పాఠశాల బాలికలలో జడ్పీహెచ్ఎస్ నామాపూర్ ప్రథమ జడ్పీహెచ్ఎస్ ఆవునూరులు ద్వితీయ స్థానంలో గెలుపొందడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మాదాస్ అనిల్ , ఉప సర్పంచ్ కొమురయ్య , ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి , కన్వీనర్ అనిల్ గౌడ్ , పిఈటిలు ,శ్రీనివాస్ రాజశేఖర్, శ్యామ్ పరశురాములు ,నరేషులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకే రిజిస్ట్రేషన్ సేవ



**రాయికల్ సెప్టెంబర్ 5 జనంసాక్షి:** రాయికల్ మండల రెవెన్యూ అధికారి నాగార్జున ప్రజ ల వద్దకే వచ్చి రిజిస్ట్రేషన్ చేసి తన ఔదార్యాన్ని చాటుకున్నారు. శనివారం కుమ్మరి పెల్లి గ్రామానికి చెందిన రాజా మహమ్మద్ తన వ్యవసాయ భూమిని అమ్ముకొని రిజిస్ట్రేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకున్నారు. నడవలేని స్థితిలో ఉన్న అతనిని కుటుంబ సభ్యులు కార్యాలయానికి కారులో తీసుకొని రాగా విషయం తెలుసుకున్న తహసిల్దార్ కార్యాలయ ఆవరణలోనే అతని వద్దకు వచ్చి రిజిస్ట్రేషన్ ప్రక్రియను పూర్తి చేశాడు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు తహసిల్దార్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భూభారతి ఆపరేటర్ గొర్ల అరవింద్ తదితరులు పాల్గొన్నారు.



## కన్నాలలో ఇంకుడు గుంతల నిర్మాణానికి శ్రీకారం

**మంథని, సెప్టెంబర్ 05, (జనంసాక్షి) :**

జలసిరి కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లి జిల్లా మంథని మండలం కన్నాల గ్రామంలో ఇంకుడు గుంతల నిర్మాణానికి గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ముగ్గులు పోశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య యాదవ్, ఎంపీడీవో శ్రీజ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత ఉండాలని దీనితో వర్షం పడ్డ ప్రతి నీరు ఒడిసి పట్టాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ గాదె దివ్య, వార్డ్ సభ్యులు పర్షవేన, అనిల్ గ్రామ కార్యదర్శి కేశెట్టి మధుకర్ ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బస్సు డిపోల పనితీరును మరింత మెరుగుపరచాలి

### ప్రయాణికులకు సురక్షితమైన సౌకర్యవంతమైన రవాణా సేవలు అందించాలి

### నిజామాబాద్ రీజియన్ అభివృద్ధికి కార్యాచరణ ఈడీ సోలమన్





**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 5 జనంసాక్షి:** టిజీఎస్ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలమన్ నిజామాబాద్ రీజియన్లో పర్యటించి రీజియన్ పరిధిలోని డిపోల పనితీరును పరిశీలించారు. నిజామాబాద్ టీజీఎస్ఆర్టీసీ రీజియన్ పనితీరుపై సమీక్షించి ప్రయాణికులకు మెరుగైన సేవలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్లు, సమావేశమై వారి వారి పనితీరును నిర్వహణను, నిర్దేశించిన అంశాల పురోభివృద్ధి నిర్వహించారు. డిపోల పనితీరును మరింత మెరుగుపరిచి, ప్రయాణికులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన మరియు సమయపాలనతో కూడిన ప్రజా రవాణా సేవలు అందించాలని సూచించారు.అనంతరం డిపో మేనేజర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రీజియన్ పనితీరుపై చర్చించి, ఆదాయాన్ని పెంచడంతో పాటు ఖర్చులను నియంత్రిస్తూ సంస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు.ప్రయాణికుల ఆదరణ పెరిగేలా సేవలను మరింత విస్తృతం చేయాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా బస్సు సర్వీసులను సమర్ధవంతంగా నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ పర్యటనలో రీజినల్ మేనేజర్ , డిప్యూటీ రీజినల్ మేనేజర్, డిపో మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణారావుకు కలం గోల్డెన్ అవార్డు



సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) : మండలంలోని కాట్నపల్లి గ్రామానికి చెందిన వాస్తు ప్లానర్ పురం కృష్ణారావుకు అరుదైన గౌరవం దక్కింది.వాస్తు రంగంలో ఆయన అందిస్తున్న సేవలకు గుర్తింపుగా కలం గోల్డెన్ వరల్డ్ అవార్డు ప్రకటించింది. తమిళనాడు రాష్ట్రం చెన్నైలో శనివారం జరిగిన కార్యక్రమంలో కృష్ణారావు ఈ పురస్కారాన్ని కృష్ణారావు అందుకున్నారు.వాస్తు రంగంలో పలు సంవత్సరాలుగా సేవలందిస్తున్న కృష్ణారావు.. వివిధ నిర్మాణాలకు వాస్తు ప్రణాళికలు రూపొందిస్తూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. నిర్మాణ స్థల పరిశీలన, వాస్తు ప్రణాళికల రూపకల్పనలో అనుభవంతో ముందుకు సాగుతున్నారు.ఈ క్రమంలో కలం గోల్డెన్ వరల్డ్ అవార్డుకు ఎంపికై చెన్నైలో పురస్కారం అందుకున్నారు.కాట్నపల్లి గ్రామానికి చెందిన కృష్ణారావుకు ఈ గౌరవం దక్కడంపై గ్రామస్థులు,కుటుంబ సభ్యులు,మిత్రులు హర్షం వ్యక్తం చేశారు.వాస్తు రంగంలో మరింత నాణ్యమైన సేవలు అందించేందుకు ఈ పురస్కారం తనకు ప్రోత్సాహంగా నిలుస్తుందని కృష్ణారావు తెలిపారు.

# ఓసిపి -3, సి హెచ్ పి విజయవంతంగా గేట్ మీటింగ్

### కార్మిక హక్కుల సాధనకు నిరంతరం పోరాడుతున్నాం: ఏఐటీయూసీ నాయకులు

**గోదావరిఖని, సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**



ఓసిపి-2 ఏరియా పరిధిలోని ఓసిపి -3, సి హెచ్ పిలో గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ విజయవంతంగా నిర్వహించారు. బ్రాంచ్ కార్యదర్శి గంధం సాంబశివరావు ఆధ్వర్యంలో, పిట్ సెక్రటరీ సెగ్గం శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ాఅచిజ) డిప్యూటీ ప్రధాన కార్యదర్శి జఒ రావు, బ్రాంచ్ సహాయ కార్యదర్శి శ్యాంసన్, వైస్ ప్రెసిడెంట్ అన్నారావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జఒ రావు, గంధం సాంబశివరావు మాట్లాడుతూ.. సింగరేణిలో గత 12 సంవత్సరాలుగా గుర్తింపు సంఘంగా ఉన్న టీబీజీకేఎస్ కార్మికుల సమస్యలపై ఎలాంటి అగ్రిమెంట్ చేయలేదని ఆరోపించారు. ఏఐటీయూసీ గుర్తింపు సంఘంగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాటం చేసి, సమ్మె నోటీసు ఇచ్చి ఖీఒఅ సమక్షంలో పలు దఫాలుగా చర్చలు జరిపినట్లు తెలిపారు.31 డిమాండ్లలో 23 డిమాండ్లను సాధించి అగ్రిమెంట్ చేయడం జరిగిందని, ఆ అగ్రిమెంట్‌లోని అంశాలను గేట్ మీటింగ్ ద్వారా కార్మికులకు వివరించినట్లు పేర్కొన్నారు. మెడికల్ బోర్డు, గత పదేళ్లుగా ప్రమోషన్లు లేకుండా ఉన్న ఏఓఇలకు ప్రమోషన్లు, గత 11 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న పేర్క్‌పై ఇన్‌కమ్ ట్యాక్స్ అంశం తదితర సమస్యలపై అగ్రిమెంట్లు సాధించినట్లు తెలిపారు.కార్మికుల సమస్యల పరిష్కారంలో ఏఐటీయూసీ నిరంతరం ముందుంటుందని నాయకులు అన్నారు. ప్రభుత్వం అధికారం కోల్పోయిన వెంటనే యూనియన్ బాధ్యతల నుంచి తప్పుకుని, ఎన్నికల నుంచి వైదొలిగిన నాయకులు ఇప్పుడు ఏఐటీయూసీ పై విమర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని వ్యాఖ్యానించారు.

ఖఓఇకు సంబంధించి వచ్చిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే లాభాల వాటా, దీపావళి బోనస్, వేజ్ బోర్డు తదితర అంశాలను కూడా సాధించేందుకు పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. 23 డిమాండ్లపై జరిగిన అగ్రిమెంట్‌పై అవగాహన లేకుండా కొన్ని సంఘాలు విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో పిట్ సహాయ కార్యదర్శులు అల్లి రమేష్, రాజశేఖర్, రాజ్‌కుమార్, సమ్మయ్య, కిషోర్, లక్ష్మీనారాయణ, మైన్స్ కమిటీ, సేఫ్టీ కమిటీ సభ్యులు ా. సదానందం, రామచందర్, రాజేంద్ర ప్రసాద్, తోట తిరుపతి, బాబూరావు, నాయకులు నరేష్, బుర్ర రమేష్, పాషా, సాంబశివరావు, భూమయ్యతో పాటు ఏఐటీయూసీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలతో ఘన సన్మానం

ఇల్లంతకుంట సెప్టెంబర్ 05(జనంసాక్షి ) డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించే ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా అలయన్స్ క్లబ్ ఆఫ్ ఇల్లంతకుంట ఆధ్వర్యంలో శ్రీ వాణి స్కూల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులను ప్రశంసా పత్రాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను అభినందిస్తూ వారి కృషిని కొనియాడారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు.

**కార్యక్రమంలో శ్రీ వాణి స్కూల్ ప్రిన్సిపల్ కోయడ**

సత్యనారాయణ,అలయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ అల్లాడి ఆనంద్ కుమార్, ప్రెసిడెంట్ అల్లాడి సంగీత, సెక్రటరీ ఏర్రోజు రవితేజ, ట్రెజరర్ అంతటి శ్రీకాంత్, పి.ఆర్.ఓ ఏర్రోజు అభిరామ్ పాల్గొన్నారు.అలయన్స్ క్లబ్ శాశ్వత సభ్యులు ఏర్రోజు గోపాలచారి, తూముకుంట మోహన్ రెడ్డి, కట్ట ఎల్లారెడ్డి, ఉప్పల వేణు, ఈదుల రవీందర్ రెడ్డి, నలుమాచ శ్రీనివాస్, మెట్ట రాములు, కొట్టె వెంకటి, జనకే రవీందర్, చీకటి మల్ల వెంకటేశం, డాక్టర్ వెన్నమనేని జగన్మోహన్, డాక్టర్ అర్కంటి శేఖర్తో పాటు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

గంగాధర సెప్టెంబర్ 06 (జనంసాక్షి): మండలంలోని న్యాల కొండన్నపల్లిలోని ఆదర్శ పాఠశాలలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో రెండు అసిస్టెంట్ కుక్ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి ఎలిగేటి మల్లికార్జున్ తెలిపారు అభ్యర్థులు ఏడవ తరగతి ఉత్తీర్ణత సాధించాలి స్థానిక మహిళా అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలి అసిస్టెంట్ కుక్ పోస్టుకు నెలకు 6500 వేతనం ఉంటుందనీ ఆసక్తి గల మహిళ అభ్యర్థులు 7వ తేదీ సాయంత్రంలోపు మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తులను అందజేయాలని తెలిపారు.

### ఈ నెల 12న జాతీయ లోక్ అదాలత్

**జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యశ్వంత్ సింగ్**

కరీంనగర్ లీగల్, సెప్టెంబర్ 5 (జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశానుసారం కరీంనగర్ జిల్లా లోని అన్ని కోర్టులలో ఈ నెల 12న జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ ఒక ప్రకటన లో తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో పెండింగ్లో ఉన్న వివిధ రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ దావాలు, కుటుంబ తగాదాలకు సంబంధించిన కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ వెహికిల్ చట్టం కి సంబందించిన కేసులు, బ్యాంకు కేసులు మరియు చిట్ ఫండ్ కి సంబంధించిన కేసులను ఇరు పక్షాల సమ్మతితో పరిష్కరించబడును. కావున కక్షి దారులు ఈ యొక్క జాతీయ లోక్ అదాలత్ ని సద్వినియోగం చేసుకోగలరు అని కోరారు.

## ప్రణిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు...



చిగురుమామిడి సెప్టెంబర్ 5 (జనంసాక్షి): మండలంలోని నవాబుపేట్ ప్రాథమిక పాఠశాలలో ప్రణిధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ చైర్మన్ బోయిని వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ గుళ్ల రజిత రాజు,బోయిని పద్మ విచ్చేసి వేడుకలను విజయ వంతం చేశారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని ఉపాధ్యాయులను గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో సర్పంచ్ గుళ్ల రజిత రాజులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయు లను శాలువాలు కప్పి,మెమొంటోలను అందజేసి ఘనంగా సత్కరించారు. సమాజ నిర్మాణంలో వారి పాత్ర అమూల్యమైనదని కొనియాడారు.విద్యార్థులకు దిశానిర్దేశం చేస్తూ,భావి భారత పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయుల దేనని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు,గ్రామ ప్రముఖులు,విద్యార్థులు మరియు ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## గునుకుల కొండాపూర్ - గన్నేరువరం మండలానికి వెళ్లే దారి పై కల్వర్టు నిర్మాణం చేపట్టాలి..

### గునుకుల కొండాపూర్ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ డిమాండ్..



గన్నేరువరం, సెప్టెంబర్ 05 (జనంసాక్షి): గన్నేరువరం మండలానికి వెళ్లే దారి గునుకుల కొండాపూర్ గ్రామంలోని ఎల్లమ్మ గుడి సమీపంలో పర్రే కాలువ పై కల్వర్టు నిర్మాణం చేపట్టాలని గునుకుల కొండాపూర్ గ్రామ సర్పంచ్ సొల్లు అజయ్ వర్మ పాలకవర్గ సభ్యులు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ.. గన్నేరువరం వెళ్లే దారిలో గుంతల మయమై రాకపోకలకు ఇబ్బందికరంగా మారిన రోడ్డుపై మొరం పోయించాలని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ని కోరారు. రోడ్డు చాలా ప్రమాదకరంగా ఉందని రాబోయే వినాయక చవితి ఉన్నందున రోడ్డ మరమ్మత్తును త్వరలో పూర్తి చేయాలని గ్రామ పంచాయతీలకు నేరుగా మొరం పోయించుకోవడానికి ప్రత్యేక నిధులు కేటాయించి గ్రామంలో ఉన్న వాడవాడలు అదేవిధంగా కల్వర్టు నిర్మాణం చేపట్టి రోడ్డును బాగు చేయాలని అన్నారు. ప్రస్తుతానికి మొరం పోయించి ఆ కల్వర్టు పైన ఉన్నటువంటి గుంతలను గుర్తి రహదారులకు ప్రమాదకరంగా ఉన్న వాటిని ఉద్ధరించడానికి వెంటనే నిధులు కేటాయించాలని పాలకవర్గం కోరుతుంది. ఆర్ అండ్ బి రోడ్డు అదే విధంగా జిల్లా పరిషత్ రెండిటి నుండి ఏదో ఒక గ్రాంట్ నుండి నిధులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. వినాయక నిమజ్జనానికి వినాయకులను తీసుకుపోవడానికి చాలా ప్రమాదకరంగా ఉన్నాయి. వెంటనే గుర్తించి వాటికి మరమ్మతులు చేపట్టాలని మండల అధికారులకు వెంటనే నిధులు కేటాయించి సర్పంచులను ఆదుకోవాలని కోరుతున్నారు.

## వేంపల్లి నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు



మల్లాపూర్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి ) మండల్ వేంపల్లి గ్రామం నుండి యువజన కాంగ్రెస్ నాయకుడు పోతు శేఖర్, 10వ వార్డు మెంబర్ మిట్టపల్లి జలపతి రెడ్డి, ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై శనివారం రోజు డిసిసి అధ్యక్షులు నందయ్య , కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు , జువ్వాడి కృష్ణారావు , ఎల్లాల జలపతి రెడ్డి వా రి ఆధ్వర్యంలో 8వ వార్డు మెంబర్ గుగ్గవత్ రాజేందర్, 9వ వార్డు మెంబర్ గుగ్గవత్ సంగీత గంగారెడ్డి, యువ నాయకుడు బాణావత్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



గంగాధర సెప్టెంబర్ 06 (జనంసాక్షి): గంగాధర మండల పరిధిలో ఇటీవల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ఆయా గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గంగాధర ఎస్ఐ వంశీకృష్ణ కోరారు. గ్రామ ప్రజలు శుభకార్యాలు లేదా ఇతర అవసరాల నిమిత్తం తమ ఇళ్లకు తాళాలు వేసి ఊరికి వెళ్లే సమయంలో తమ ఇళ్ల భద్రతకు సంబంధించి ముందస్తుగా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా అనుమానాస్పద కార్యకలాపాలు కనిపించినట్లయితే, వెంటనే గంగాధర పోలీస్ స్టేషన్ కు లేదా ఎస్ ఐ వంశీకృష్ణ సెల్ నెంబర్ 87126 70768 కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న గురుగుపెల్లి నర్సింగరావు



మల్లాపూర్ సెప్టెంబర్05 (జనంసాక్షి): విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా 24 సంవత్సరాలుగా విద్యారంగంలో విశిష్ట సేవలందిస్తున్న గురుగుపెల్లి నర్సింగరావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. ఈ సందర్భంగా శనివారం జగిత్యాల కలెక్టరేట్లో నిర్వహించిన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్, అడిషనల్ కలెక్టర్ రాజా గౌడ్, జిల్లా విద్యాధికారి కె. రాము మరియు జిల్లా గ్రంథాలయ చైర్మన్ దినేష్ కుమార్ గార్ల చేతుల మీదుగా ఆయన ఈ అవార్డును స్వీకరించారు. నర్సింగరావు తన 24 సంవత్సరాల ఉపాధ్యాయ సేవలో వివిధ పాఠశాలల్లో అంకితభావంతో పనిచేశారు. మల్లాపూర్ మండలం రేగుంట ప్రాథమిక పాఠశాలలో 7 సంవత్సరాలు, రాయికల్ మండలం మూటపల్లి ప్రాథమిక పాఠశాలలో 7 సంవత్సరాలు, మల్లాపూర్ మండలం సాతారం ప్రాథమిక పాఠశాలలో 7 సంవత్సరాలు, ప్రస్తుతం మల్లాపూర్ మండలం రేగుంట ప్రాథమిక పాఠశాలలో గత 3 సంవత్సరాలుగా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా పి ఆర్ టీ యూ టీ ఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోగిల కృష్ణ, కుంబాల శ్రీనివాస్ రెడ్డి, లక్కడి శ్రీనివాసరెడ్డి, మల్లాపూర్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు దేశిరాజు, రాజేష్, మంగ నవీన్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు ఎనగందుల శ్రీనివాస్ తదితరులు నర్సింగ రావును అభినందించారు.

## సింగరేణి సెక్టార్ -3 ఉన్నత పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

### స్వయంపాలన దినోత్సవంలో భాగంగా ఉపాధ్యాయులుగా మారిన 10వ తరగతి విద్యార్థులు

యైటింక్లైన్ కాలనీ, సెప్టెంబర్ 5 (జనంసాక్షి) భారతరత్న డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని రామగుండం ఏరియా?2, 8వ కాలనీలోని సింగరేణి ఉన్నత పాఠశాల సెక్టార్?3లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ముందుగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీ వేణుగోపాల్, ప్రిన్సిపాల్ శ్రీమతి స్వర్ణలత ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

**ఆకట్టుకున్న స్వయంపాలన దినోత్సవం**

వేడుకల్లో భాగంగా 10వ తరగతి విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థినులు చీరలు, విద్యార్థులు ఫార్మల్ దుస్తులు ధరించి ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల బాధ్యతలను స్వయంగా నిర్వర్తిస్తూ పాఠాలు బోధించడం, క్రమశిక్షణను పాటించడం వంటి కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. అనంతరం విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయు లందరినీ శాలువాలు, పూల బొకేలతో ఘనంగా సన్మానించి తమ కృతజ్ఞతలను తెలియజేశారు.

**ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం**

ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీ వేణుగోపాల్ మాట్లాడుతూ డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా రంగానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు జ్ఞానాన్ని అందించడంతో పాటు మంచి విలువలు, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన జీవన విధానాన్ని నేర్పడంలో ఉపాధ్యాయులు మార్గదర్శకులుగా నిలుస్తారని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ శ్రీనివాస్, శ్రీమతి సుధా,



శ్రీమతి జయలక్ష్మి, శ్రీమతి ఇందిర, శ్రీమతి చంద్రావతి తదితర ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, వందలాది మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# మెట్‌పల్లిలో ఎమ్మెల్యే డా. సంజయ్ ఆధ్వర్యంలో ధర్నా..

## విద్యార్థులకి,యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి : ఎమ్మెల్యే డా. సంజయ్

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 5(జనంసాక్షి)**
విద్యార్థులు, యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మెట్‌పల్లి పట్టణంలో ఎమ్మెల్యే డా. సంజయ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఎన్నికల సమయంలో జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ఉద్యోగ నియామకాలు చేపడతామని, విద్యార్థులకు స్కూటీలు అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీలను విస్మరించిందని ఎమ్మెల్యే విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యార్థులకు, విద్యా వ్యవస్థకు నష్టం కలిగించే ఊా 97ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మొండివైఖరి వీడి విద్యార్థులకు అనుకూల





నిర్ణయాలు తీసుకోవాలని కోరారు.నిరుద్యోగ యువత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తుండగా, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ సకాలంలో అందడం లేదని అన్నారు. వెంటనే జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ నియామకాలు చేపట్టాలని, విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఊా 97ను రద్దు చేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ ధర్నాలో బీఆర్ఎస్ నాయకులు, యువత, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఘనంగా కోదండరాం జన్మదిన వేడుకలు

**మెట్ పల్లి, సెప్టెంబర్ 5(జనంసాక్షి)**
తెలంగాణ ఎమ్మెల్సీ, తెలంగాణ జనసమితి వ్యవస్థపాక అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం 72 వ జన్మదిన వేడుకలు శనివారం మెట్ పల్లి లో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో రైతు విభాగం రాష్ట్ర అధ్యక్షులు మరియు కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జి కంతి మోహన్ రెడ్డి కేక్ కట్ చేసి, కోదండరాం కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సేవలో ఆయన మరిన్ని జన్మదినాలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం కార్యకర్తలకు ఆయన స్వీట్లు పంపిణి చేసారు. ఈ వేడుకల్లో బాల్కొండ నియోజకవర్గం ఇంచార్జి బాస రమేష్ యాదవ్, జగిత్యాల జిల్లా కార్యదర్శి చింతకుంట శంకర్, మెట్ పల్లి, ఇబ్రహీంపట్నం అధ్యక్షులు పసునూరి శ్రీనివాస్, కంతి రమేష్, విద్యార్థి జనసమితి రాష్ట్ర కార్యదర్శి జిల్లపల్లి దిలీప్, యువజన సమితి నాయకులు వన్నెల శశి, మాజీ ఎంపిటీసి గూడ రాజ రెడ్డి, రెబ్బటి మల్లయ్య యాదవ్, ఏశాల గంగారెడ్డి, బొడ్డు సుధాకర్, లక్ష్మి నారాయణ, యండి రంజాన్, కిషన్ రెడ్డి, భూమేశ్వర్, కనక మహేష్, గజ్జ రాజేందర్, నాచుపల్లి తిరుపతి, రాజేశ్వర్ పాల్గొన్నారు.



## నేత్రదానంపై అవగాహన కల్పించిన లయన్స్ క్లబ్

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
41వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో రేకుర్తిలోని డా. భాస్కర్ మాడెకర్ చారిటబుల్ ఐ హాస్పిటల్‌లో నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన రోగులు, వారి వెంట వచ్చిన వారికి నేత్రదానం ప్రాధాన్యతను వివరించారు.మరణానంతరం నేత్రదానం చేయడం ద్వారా అంధులకు చూపును ప్రసాదించవచ్చని వివరించి, ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడంతో పాటు ఇతరులను కూడా ప్రోత్సహించాలని సూచించారు. అనంతరం నేత్రదానం చేస్తామని, ఇతరులతో చేయిస్తామని పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి చైర్మన్, ట్రస్టు బోర్డు సభ్యులు ఇంజనీర్ కోల అన్నారెడ్డి, వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఏడు నెలల హుండీ ఆదాయం రూ.3.79 లక్షలు

**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 05 (జనంసాక్షి)**
శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఏడు నెలల హుండీ లెక్కింపు కార్యక్రమం నిర్వహించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ పరిశీలకులు ఎం. రాజమౌళి పర్యవేక్షణలో దేవస్థాన హుండీలను విప్పి లెక్కించగా రూ. 3,79,385 నగదు లభించింది. అలాగే 6 గ్రాముల 500 మిల్లీగ్రాముల మిశ్రమ బంగారం, 115 గ్రాముల వెండి లభించినట్లు దేవాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ యాగండ్ల అనిల్‌కుమార్ గౌడ్, కార్యనిర్వహణాధికారి కె. కాంత్‌రెడ్డి తెలిపారు.హుండీ లెక్కింపు కార్యక్రమం లో ధర్మకర్తల మండలి సభ్యులు సత్యనారాయణ, కవిత, శ్రీనివాస్‌తో పాటు దేవాలయ అర్చకులు, సిబ్బంది, గోవిందపతి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.

## వినాయక చవితి వేడుకల్లో విద్యుత్ భద్రతకు ప్రాధాన్యత



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** వినాయక చవితి వేడుకల సందర్భంగా విద్యుత్ ప్రమాదాల నివారణకు ప్రజలు, గణేష్ మండపాల నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ వి. గంగాధర్ సూచించారు. ఈ నెల 14న వినాయక చవితి నేపథ్యంలో మండపాలు, విద్యుత్ అలంకరణలు, విగ్రహాల తరలింపు, నిమజ్జన సమయంలో భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించా లని కోరారు.నిమజ్జన మార్గాల్లో విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఇతర పరికరాలను సిబ్బంది ముందుగానే పరిశీలించాలని ఎస్‌ఈ సూచించారు. ఎత్తైన విగ్రహాలు, క్రేన్లు, భారీ వాహనాలు విద్యుత్ లైన్లకు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మండపాల నిర్వాహకులు అధికారిక విద్యుత్ కనెక్షన్ మాత్రమే తీసుకుని, నాణ్యమైన ఐఎస్‌ఐ మార్క్ వైర్లు, సరైన సామర్థ్యం కలిగిన ఎంసీబీ, రక్షణ పరికరాలను వినియోగించాలని తెలిపారు.తెగిపోయిన విద్యుత్ తీగలు, లూజ్ లైన్లు లేదా ప్రమాదకర పరిస్థితులు కనిపిస్తే వాటిని తాకకుండా వెంటనే 1912 టోల్‌ఫ్రీ నంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. కేబుల్, ఇంటర్నెట్ వైర్లు తక్కువ ఎత్తులో వేలాడకుండా సంబంధిత నిర్వాహకులతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి టీజీఎన్‌పీడీసీఎల్‌కు సహకరించి పండుగను సురక్షితంగా నిర్వహించుకోవాలని ఎస్‌ఈ గంగాధర్ విజ్ఞప్తి చేశారు.

## కార్యవర్గాన్ని సన్మానిస్తున్న విశ్రాంత ఉద్యోగులు

### గురుపూజోత్సవం సందర్భంగా విశ్రాంత ఉద్యోగులకు సన్మానం



**ముస్తాబాద్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**
ముస్తాబాద్ మండల కేంద్రంలో పాటు పలు గ్రామాల్లో పాఠశాలల్లో వివిధ సంస్థల్లో గురుపూజోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో విశ్రాంత ఉద్యోగి కరెడ్ల తిరుమలరెడ్డిని ఘనంగా సన్మానించారు అంతకుముందు జరిగిన మండల విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షుడిగా గోవర్ధన్ రెడ్డి ప్రధాన కార్యదర్శిగా తుకారాం గాంధీ కోశాధికారిగా బాల ఎల్లం గౌడ్ అసోసియేషన్ స్టేట్ అధ్యక్షుడిగా మధుసూదన్ రెడ్డి లింగారావు సంయుక్త కార్యదర్శిగా విట్టల్ ఆర్గనైజర్ సిగరెట్ గా ప్రభాకర్ రావు ప్రచార కార్యదర్శిగా చంద్రం జిల్లా కౌన్సిలర్ గా ఎల్లారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారిగా వ్యవహరించిన లక్ష్మణ్ రావు దేవదాస్ తెలిపారు నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించారు

## లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**గన్నేరువరం, సెప్టెంబర్ 05 (జనంసాక్షి):**
కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలపై తప్పుడు ప్రచారం చేసే వారిని తరిమికొట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపునిచ్చారు. శనివారం తిమ్మాపూర్, ఎల్ఎండీ కాలనీలోని అరుంధతీ ఫంక్షన్ హాల్ గన్నేరువరం మండలానికి చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనలకు పూనుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో అమలు చేయలేని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల్లోనే అమలు చేసిందని ఆయన గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొడ్డు సునీల్, ఇన్చార్జి ఎంపీడీవో సురేందర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాంతగి అనిల్, మహిళా అధ్యక్షురాలు జెల్లా రాజేశ్వరి, కాంగ్రెస్ నాయకులు బుర్ర తిరుపతి గౌడ్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రజల్లో ఉనికి కోసమే బిఆర్ ఎస్ నాయకులు విమర్శలు

**ముస్తాబాద్ సెప్టెంబర్ 5 (జనంసాక్షి)**
ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేక ప్రజల్లో ఉనికి కోసమే బిఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గజ్జెల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లా బాల్ రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ కనమెని చెక్రదర్ రెడ్డి అన్నారు.మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గజ్జల రాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన ఆర్ గ్యారంటీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు ఇందిరమ్మఇళ్లకుఐదులక్షలుఇస్తున్నామన్నారు . రాష్ట్రవ్యాప్తంగా 15 లక్షల రేషన్ కార్డు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దేని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు బాకీ కార్డు పేరుతో చేస్తున్న సమ్మెలను ప్రజలు నమ్మే ప్రసక్తి



లేదని తేల్చి చెప్పారు. రైతులకు మహిళలకు యువతకు సబ్ అండ్ వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమాన్ని చూడలేక కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. మీరు చేస్తున్న అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మకుండా తిరిగి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని వెల్లడించారు. ఈ సమావేశంలో మండల అధ్యక్షులు గజ్జల రాజు, కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ జిల్లా కో కన్వీనర్ కనమేని చక్రధర్ రెడ్డి, ఆత్మ కమిటీ జిల్లా అధ్యక్షులు కొండం రాజిరెడ్డి, యూత్ విభాగ మండల అధ్యక్షులు రంజాన్ నరేష్, నాయకులుఆరుట్ల మహేష్, మిరుదొడ్డి భాను,యాగండ్ల మల్లేష్,ఉచ్చిడి బాల్ రెడ్డి,శీల ప్రశాంత్, గోవర్ధన్ నాయక్,సారుగు రాకేష్,మామిళ్ల ఆంజనేయులు, శ్రీనివాసరెడ్డి,బండారి సాయి,కుంబాల ప్రశాంత్, తలారి నర్సయ్య తదితరులు కలరు.

# నిరుద్యోగుల పాలిట శాపంగా రేవంత్ సర్కార్

## - మంత్రుల సిఫారసుతో రాజన్న ఆలయంలో వేరే ప్రాంతాల వ్యక్తులకు ఉద్యోగాలు
## - బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు

**వేములవాడ, సెప్టెంబర్ 5 (జనంసాక్షి):** రాజన్న ఆలయంలో మంత్రుల సిఫారసుతో వేరే ప్రాంతాల వ్యక్తులకు ఉద్యోగాలు ఎలా ఇస్తారని కాంగ్రెస్ హామీల వల్ల యువతకు మిగిలింది నిరాశేనని బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మినరసింహారావు అన్నారు. సిరిసిల్ల జిల్లా లో 4వేల మందికి నిరుద్యోగభృతి ఇస్తానని చెప్పిన రేవంత్ ఎందుకు ఇవ్వడం లేదని, స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు నిరుద్యోగుల కోసం అడగాల్సిన బాధ్యత లేదా అంటూ ప్రశ్నించారు. వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 1000 రోజుల కాంగ్రెస్ దగాపై పోరుబాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. తెలంగాణ చౌక్ లో, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలవేసి విద్యార్థిని విద్యార్థులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు నిరసన తెలిపారు. తెలంగాణ చౌక్ నుంచి త్రినేత్ర ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీగా తరలివచ్చారు . వద్దురా నాయన, కాంగ్రెస్ పాలన అంటూ నినాదాలు చేశారు. చదువును విద్యార్థులకు భారం చేయాలనీ చుస్తున్నారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలు తొలి ఏడాదిలోనే ఉద్యోగాల భర్తీ చేస్తామన్న హామీ ఏమైందని రేవంత్ సర్కార్ ను ప్రశ్నించారు. యువతకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తానని ఎందుకు మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి ఏటా నియామక క్యాలెండర్ అన్న హామీ ఏమైంది? నోటిఫికేషన్ల కోసం యువత ఇంకా ఎందుకు ఎదురుచూడాలంటూ ప్రశ్నించారు. రూ.5 లక్షల విద్యా భరోసా, విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక భరోసా ఏమైందని ప్రశ్నించారు. ఫీజుల భారం తగ్గిస్తామన్న ప్రభుత్వం.. విద్యార్థులను ఇబ్బందుల్లోకి ఎందుకు నెట్టిందని నిలదీశారు. సకాలంలో స్కాలర్‌షిప్‌లు అందిస్తామన్న హామీ విద్యార్థుల ఎదురుచూపులకు ముగింపు ఎప్పుడు అంటూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న హామీ , ఉద్యోగ అవకాశాలు ఎక్కడ? అంటూ ప్రశ్నించారు. యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్న హామీలు కాగితాలకే పరిమితమా అంటూ ధ్వజమెత్తారు. వేములవాడ రాజన్న ఆలయంలో వేరే ప్రాంతాల వ్యక్తులకు మంత్రులు సిఫారసులు చేస్తే ఉద్యోగాలు ఇస్తున్నారు. వేములవాడ నిరుద్యోగులకు ఏమిస్తున్నారు అంటూ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ప్రశ్నించారు. ఎన్నికల ముందు హామీలతో యువతను నమ్మించారు.. అధికారంలోకి వచ్చాక ఆ హామీలనే మరిచిపోయారని, విద్యార్థులు, యువత, నిరుద్యోగుల భవిష్యత్‌తో ఇకనైనా చెలగాటం ఆపి, ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.





## రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల, కళాశాలను సందర్శించిన ఆలయ డీఈవో

వేములవాడ, సెప్టెంబర్ 5 (జనంసాక్షి): వేములవాడ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ సంస్కృత పాఠశాల, కళాశాలను ఆలయ డీఈవో ప్రతాప నవీన్ కుమార్, ఏఈవో నాగుల మహేష్ గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు తరగతి గదులకు వెళ్లి ఉపాధ్యాయుల బోధనా తీరును గమనించారు. విద్యార్థులతో నేరుగా మాట్లాడి పాఠాలు ఏ విధంగా అర్థమవుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు, అధ్యాపకులు , విద్యార్థుల హాజరు రిజిస్టర్లను, సంబంధిత రికార్డులను పరిశీలించారు. విద్యార్థులకు భోజనం అందించే ప్రదేశాన్ని పరిశుభ్రత దృష్ట్యా సందర్శించిన అధికారులు, విద్యార్థులకు స్వయంగా ఆహారాన్ని వడ్డించారు. భోజనం రుచి, నాణ్యత ఎలా ఉందని విద్యార్థులను అడిగి. తెలుసుకున్నారు. అనంతరం ఆట స్థలంతో పాటు పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించి, ఇంకా ఏమైనా అదనపు వసతులు అవసరమా అని ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి వివరాలు నమోదు చేసుకున్నారు. పాఠశాల, కళాశాలల్లో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించాలని అధికారులు స్పష్టం చేశారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా యూనిఫాం ధరించి, ఐడీ కార్డులు వేసుకోవాలని, నుదుటన బొట్టు పెట్టుకుని రావాలని సూచించారు. ఈ పరిశీలనలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణలో కఠినంగా వ్యవహరించాలి:జిల్లా ఎస్పీ మహేష్ బిగితే

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 05, (జనంసాక్షి) :** వార్షిక తనిఖీల్లో భాగంగా శనివారం ఎల్లారెడ్డిపేట పోలీస్ సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి వారు ప్రదర్శించిన ఫూట్ డ్రిల్, లాఠీ డ్రిల్ను పరిశీలించి అభినందించారు. అనంతరం స్టేషన్, సర్కిల్ పరిధిలో నమోదైన కేసులు, పెండింగ్ కేసులు దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు, పెట్రోలింగ్ నిర్వహణ, రౌడీషీటర్లు, పాత నేరస్తులపై నిఘా తదితర అంశాలను క్షుణంగా సమీక్షించారు. ప్రజలకు అందిస్తున్న పోలీసు సేవలపై ఆరా తీసి సర్కిల్ పరిధిలోని అధికారుల, సిబ్బంది పనితీరు భేషుగ్గా ఉందని అభినందించారు. శాంతి భద్రతల పరిరక్షణ విషయంలో అప్రమత్తంగా ఉంటూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అధికారులను ఎస్పీ ఆదేశించారు. ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించి పారదర్శకమైన సేవలను అందించాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, డిజిటల్ చెల్లింపుల భద్రత, మోసగాళ్లు అనుసరిస్తున్న కొత్త పద్దతులపై ప్రజలను ప్రజలను చైతన్యపరిచి, అప్రమత్తంగ చేయాలని అధికారులను ఆదేశించారు. డయల్-112కు వచ్చే ప్రతి కాల్‌పై వెంటనే స్పందించి, సంఘటన స్థలానికి వేగంగా చేరుకుని బాధితులకుత తక్షణ న్యాయం అందేలా చేరుకుని బాధితులకు తక్షణ న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాత నేరస్తులపై, రౌడి షీటర్స్ పై నిరంతరం నిఘా కొనసాగించాలని, వారిని ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ నేరాల నివారణకు కృషి చేయాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పి నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, ఎస్ఐలు రమేష్, శ్రీకాంత్, లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.



**సాంకేతికతను సమర్ధవంతంగా వినియోగిస్తూ ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలందించాలి...**

## వరిలో తడి-పొడి పద్ధతిపై అవగాహన

**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండలంలోని వెలిచాల గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల రావెప్ విద్యార్థులు రైతు పర్శరాములు వరి పొలంలో ప్రత్యామ్నాయ తడి-ఆరి పద్ధతి పైప్ అమరికపై అవగాహన కల్పించారు. వరి పొలంలో నిరంతరం నీరు నిలబెట్టకుండా, రంధ్రాలున్న ప్లాస్టిక్ పైపును అమర్చి నేలలో తేమను బట్టి అవసరమైనప్పుడే నీరు పెట్టే విధానాన్ని విద్యార్థులు రైతుకు చేసి చూపించారు. ఈ పద్ధతి ద్వారా సుమారు 30 శాతం వరకు సాగునీరు ఆదా కావడంతో పాటు విద్యుత్ ఖర్చు తగ్గుతుందని తెలిపారు. అంతేకాకుండా వేరు వ్యవస్థ దృఢపడి పంట తెగుళ్ల బారిన పడకుండా మంచి దిగుబడి వస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విద్యార్థులు వెంకటేష్, రోహిత్, రాజు, దుర్గా ప్రసాద్, నవీన్, ఇమ్రాన్ పాల్గొన్నారు.



### విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంతో
# ఉపాధ్యాయుల పాత్ర కీలకం

**తల్లిదండ్రులు జన్మనిస్తే ... ఉపాధ్యాయులు జీవితానికి దిశానిర్దేశం చేస్తారు**

**టీచర్స్ డే సందర్భంగా దుమాల ఏలకవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సందర్శన**

**ఉపాధ్యాయుల సేవలను కొనియాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**ఎల్లారెడ్డిపేట, సెప్టెంబర్ 05, (జనంసాక్షి) :** విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, వారి లక్ష్య సాధనకు మార్గనిర్దేశం చేసి, ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం ఎల్లారెడ్డిపేట మండలంలోని దూమల ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ సందర్శించి, విద్యార్థుల విద్యాభ్యాసం, వారు సాధించాలనుకుంటున్న లక్ష్యాలు, భవిష్యత్ ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు. మనకు జన్మనిచ్చేది తల్లిదండ్రు లైతే మన జీవితానికి జ్ఞానాన్ని, మార్గదర్శ త్వాన్ని అందించేది ఉపాధ్యాయులని తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తూ, వారిని ఉన్నత లక్ష్యాల వైపు నడిపించడంతో ఉపాధ్యాయల పాత్ర అమూల్యమైనది జిల్లా ఎస్పీ అన్నారు. నేను ఈ రోజు రాజన్నసిరిసిల్ల జిల్లా ఎస్పీగా ఈ స్థాయిలో ఉన్నానంటే, నాకు విద్యాబుద్ధులు నేర్పి, మంచి మార్గాన్ని చూపించిన నా గురువుల పాత్ర ఎంతో ఉందని ఎస్పీ తన గురువులను ఈ సందర్భంగా ఆత్మీయంగా గుర్తు చేసుకున్నారు. గురువులు విద్యార్థులకు మార్గం చూపించే దిక్సూచి వంటివారని, విద్యార్థులు గురువులు చూసిన మార్గంలో క్రమశిక్షణ, పట్టుదలతో ముందుకు సాగితే తమ లక్ష్యాలను సాధించి ఉన్నత శిఖరాలను ఆధిరోహించాలన్నారు. విద్యార్థుల అభివృద్ధి కోసం ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని, సేవలను కొనుయాడుతూ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి వారిని ఘనంగా సన్మానించారు. కష్టపడితే ఏదైనా సాధించవచ్చని అందరూ తమ లక్ష్యాలను చేరుకుని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో సోసల్ మీడియా, గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎస్పీవెంట డీఎస్పీ నాగేంద్రచారి, సిఐ వెంకటేష్, ఎస్ఐలు పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థుల విజయాలే లక్ష్యంగా.. ఉపాధ్యాయ అవార్డు సొంతం

### - కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా పురస్కారం

### - అభినందించిన ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మటేటి సంజీవ్ కుమార్




**సుల్తానాబాద్,5(జనం సాక్షి):** విద్యార్థుల విజయాలే లక్ష్యంగా, వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలనే సంకల్పంతో విద్యారంగంలో అంకితభావంతో సేవలందిస్తున్న మటేటి కృష్ణ ప్రియకు పెద్దపల్లి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లభించింది. విద్యార్థుల విద్యా ప్రగతి, సమగ్ర వికాసం, నైపుణ్యాల అభివృద్ధి కోసం ఆమె చేస్తున్న నిరంతర కృషికి గుర్తింపుగా ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం దక్కింది. పెద్దపల్లిలో నిర్వహించిన ప్రత్యేక సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా ఆమె ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్నారు.

- విద్యార్థులే కేంద్రంగా బోధన : ఉపాధ్యాయ వృత్తిని కేవలం ఉద్యోగంగా కాకుండా బాధ్యతగా భావిస్తూ కృష్ణ ప్రియ విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా బోధనకు ప్రాధాన్యం ఇస్తున్నారు. తరగతి గదిలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారిలోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. చదువుతో పాటు క్రమశిక్షణ, వ్యక్తిత్వ వికాసం, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర అంశాల్లో విద్యార్థులను ప్రోత్సహిస్తూ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారు.

- నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం : ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ఆమె పనిచేస్తున్నారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని గుర్తించి, వారికి తగిన ప్రోత్సాహం అందించడం, విద్యా ప్రమాణాలను మెరుగుపర్చడం, తల్లిదండ్రులతో సమన్వయం చేసుకుంటూ విద్యార్థుల ప్రగతిని పర్యవేక్షించడం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించి భవిష్యత్తు లక్ష్యాలను సాధించేలా మార్గనిర్దేశనం చేస్తున్నారు.

- కృషికి లభించిన గుర్తింపు :ఉపాధ్యాయ వృత్తిపై అంకితభావం, విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ, విద్యా రంగంలో చేస్తున్న విశిష్ట సేవలు, పాఠశాల అభివృద్ధికి అందిస్తున్న సహకారం వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ఆమెను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేశారు. జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారం అందుకోవడం ఆమె సేవలకు లభించిన గౌరవంగా పలువురు అభివర్ణించారు. ఈ అవార్డు మరింత బాధ్యతతో విద్యార్థుల కోసం పనిచేయాలనే ఉత్సాహాన్ని కలిగిస్తుందని కృష్ణ ప్రియ పేర్కొన్నారు.

- చైర్మన్ అభినందనలు :కృష్ణ ప్రియకు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు రావడం పట్ల ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మటేటి సంజీవ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కృష్ణ ప్రియ చేస్తున్న కృషికి ఈ అవార్డు తగిన గుర్తింపు అని అన్నారు. ఉపాధ్యాయురాలిగా ఆమె చూపుతున్న అంకితభావం, విద్యార్థుల పట్ల బాధ్యతాయుతమైన విధానం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ పురస్కారం పాఠశాలకే కాకుండా ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులందరికీ గర్వకారణమన్నారు.

- పాఠశాలలో హర్షాతిరేకం : మటేటి కృష్ణ ప్రియ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకోవడంతో ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో హర్షం వ్యక్తమైంది. పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది ఆమెను అభినందించారు. ఆమె సేవలు తోటి ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల విజయాలను తన విజయాలుగా భావిస్తూ పనిచేస్తున్న కృష్ణ ప్రియకు లభించిన ఈ గౌరవం విద్యారంగంలో ఆమె చేస్తున్న కృషికి నిదర్శనమని అన్నారు.విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపిస్తూ, వారిలోని ప్రతిభను వెలికితీసేందుకు మరింత కృషి చేయాలని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పురస్కారాలు అందుకోవాలని చైర్మన్ మటేటి సంజీవ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, శ్రేయోభిలాషులు ఆకాంక్షిస్తూ ఆమెకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# ఉపాధ్యాయులే సమాజానికి మార్గదర్శకులు

### - వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘన సన్మానం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :** సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు మరువ లేనివని పలువురు పేర్కొన్నారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ని పురస్కరించుకొని శుక్రవారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి వారి సేవలను కొనియాడారు.రిటైర్డ్ ఉపాధ్యాయులు మాదరబోయిన రాజేంద్రప్రసాద్, గడ్డం శ్రీనివాస్, దర్శనాల రామచంద్రం, వెంకటపతి, వేల్పుల సాగర్ లతో పాటు అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్ లను శాలువాలు కప్పి, ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి అందించిన విద్యా సేవలు, ఆయన ఆశయాలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు. ఉపాధ్యాయ వృత్తి కేవలం ఉద్యోగం మాత్రమే కాదని, సమాజ భవిష్యత్తును తీర్చిదిద్దే మహత్తర బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, దేశభక్తి, సామాజిక బాధ్యతలను పెంపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమైనదని తెలిపారు.విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపుతూ ఎన్నో తరాలను తీర్చిదిద్దిన రిటైర్డ్ ఉపాధ్యాయులను గుర్తించి సన్మానించడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల సేవలను గౌరవించడం ద్వారా సమాజం వారి పట్ల తన కృతజ్ఞతను చాటుకుంటుందని పేర్కొన్నారు.అలాగే క్రీడా రంగంలో ప్రతిభ కనబరుస్తూ సుల్తానాబాద్ ప్రాంతానికి పేరు ప్రఖ్యాతులు తీసుకొస్తున్న అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధుకర్‌ను సన్మానించడం ద్వారా యువతలో క్రీడల పట్ల మరింత ఆసక్తి పెరుగుతుందని అన్నారు. విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యత ఇస్తే యువత శారీరకంగా, మానసికంగా దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు.వాకర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణతో పాటు సమాజ సేవా కార్యక్రమాల్లోనూ తమ వంతు బాధ్యతగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఉపాధ్యాయులను సన్మానించడం ద్వారా వారి సేవలను గుర్తు చేసుకోవడంతో పాటు భావితరాలకు స్ఫూర్తిని అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చొప్పరి సుమన్, ప్రధాన కార్యదర్శి, నిట్టూరి శ్రీనివాస్, కోశాధికారి, కామన్ శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు అమిరి శెట్టి రాజలింగం, కార్యవర్గ, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు,ఉపాధ్యాయులు,రిటైర్డ్ ఉపాధ్యాయులు, క్రీడాకారులు,పలువురు ప్రముఖులు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఆంజనేయస్వామికి ఇత్తడి తొడుగు ఆభరణం

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :** మండలంలోని మంచరామి గ్రామంలో,శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో స్వామివారికి ఆంజనేయస్వామి రూపంలో ప్రత్యేకంగా తయారు చేయించిన ఇత్తడి తొడుగు ఆభరణాన్ని సమర్పించారు. గ్రామ సర్పంచ్ ఉప్పు లక్ష్మీ ఆధ్వర్యంలో, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి తిరుపతి సహకారంతో ఈ ఆభరణాన్ని ఏర్పాటు చేశారు.స్వామివారికి ప్రత్యేక అలంకరణ లో భాగంగా రూపొందించిన ఈ ఇత్తడి తొడుగు ఆభరణం భక్తులను ఆకట్టుకుంది.ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు.



# మార్కెట్ యార్డ్‌లో నూతన షెడ్ల నిర్మాణం

**వేములవాడ (జనంసాక్షి):** వేములవాడ వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఆవరణలో శనివారం మార్కెట్ కమిటీ పాలకవర్గ సమావేశం చైర్మన్ రొండి రాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్‌కు వచ్చే రైతులు, వ్యాపారుల సౌకర్యార్థం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో రూ. 67 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా షెడ్లు (సెటర్లు) నిర్మించేందుకు పాలకవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది.?ఈ సందర్భంగా పాలకవర్గ ప్రతినిధులు మాట్లాడుతూ మార్కెట్ యార్డ్‌లో మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. వర్షం, ఎండల నుండి ధాన్యం, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు పాడవకుండా ఉండేలా ఈ నూతన షెడ్ల నిర్మాణం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. త్వరలోనే పనులను ప్రారంభించి అందుబాటులోకి తీసుకువస్తామని వెల్లడించారు. ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, పాలకవర్గ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# సమాజంలో గురువుకి ప్రత్యేక గౌరవం

### - జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల

### - సుల్తానాబాద్ లో ఎంఎంపిఎస్ స్కూల్ ను సందర్శించిన జిల్లా జడ్జి



సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :

సమాజంలో గురువుకి ప్రత్యేక స్థానం ఉందని, గురువులను గౌరవించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల అన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా శనివారం సుల్తానాబాద్ లోని అశోకనగర్ ఎంఎంపిఎస్ స్కూల్ ను జిల్లా జడ్జి సునీత కుంచాల సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి సునీత మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా ఉండాలని సూచించారు. ప్రైమరీ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో చట్టాల గురించి వివరించారు. ఎవరికైనా ఏవైనా ఇబ్బందులు ఉన్నట్టయితే న్యాయ సేవ అధికార సంస్థకు తెలిపినట్లైతే ఆ సమస్యలను పరిష్కరించెందుకు తోడ్పడుతామని జిల్లా జడ్జి సునీత తెలిపారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు జడ్జి లను ఘనంగా సన్మానించారు. జిల్లా జడ్జి వెంట జిల్లా న్యాయ సేవాధికార సంస్, కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి శ్రీనిజ కోహిర్కర్ , సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వోడ్నాల రవీందర్, వైస్ ప్రెసిడెంట్ ఆవుల శివకృష్ణ,న్యాయవాది సామల రాజేంద్రప్రసాద్, పోలీస్ సిబ్బంది, ప్రధానోపాధ్యాయులు బి.రమేష్,ఉపాధ్యాయులు స్నేహలత, స్రవంతి,నేహా,విద్యార్థులు పాల్గొన్నారు.





**ఆరవ వార్డులో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణాష్టమి ఉట్టి వేడుకలు**

**- కౌన్సిలర్ బాకమ్ సాయి కిరణ్ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు**

**- ఉల్లాసంగా ఉత్సాహభరితంగా సాగిన ఉట్టి వేడుకలు**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :**

శ్రీ కృష్ణాష్టమి ని పురస్కరించుకొని, శుక్రవారం రాత్రి ఆరవ వార్డులో కౌన్సిలర్ బాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో ఉట్టి వేడుకలు అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఉట్టి వేడుకలకు కౌన్సిలర్ సాయికిరణ్ భారీ ఏర్పాట్లు చేయగా,యువకులు ఉల్లాసంగా ఉత్సాహభరితంగా ఉట్టి వేడుకల్లో పాల్గొని పదివేల నగదు బహుమతులను అందుతున్నారు.ఉట్టి బహుమతులను రాకేష్ రెడ్డి, కౌన్సిలర్ సాయికిరణ్ చేతుల మీదుగా యువతకు అందజేశారు.ఈ సందర్భంగా ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ మాట్లాడుతూ ఆరవ వార్డులో ఏ పండుగ అయిన ఘనంగా జరిపించేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు.మహిళలు సైతం ఉట్టి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చిన్నారి వేషధారణ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో రాకేష్ రెడ్డి తో పాటు, కాంగ్రెస్ నాయకులు న్యాతరి దేవేందర్, ఆరేపల్లి కిరణ్, ఆరేపల్లి హేమన్ రాజు,మామిడిపల్లి శ్రీకాంత్,కొంద్ర ప్రణయ్,సోహన్ రాజు,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

**ప్రజా పాలన వెయ్యి రోజుల విజయోత్సవ ర్యాలీకి,**

**తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**

**- వెయ్యి రోజుల పాలన విజయవంతం**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజుల పాలన విజయ వంతంగా ముగించుకోవడంతో శనివారం పెద్దపల్లి పునారం,రోడ్డు నుండి,తలపెట్టిన విజయోత్సవ ర్యాలీకి, భారీ బైక్ ర్యాలీని సుల్తానాబాద్ మున్సిపల్ నుండి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజాప్రతినిధులు నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాలతో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు వేగోళం అబ్బయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ,అన్ని వార్డుల కౌన్సిలర్ల ఆధ్వర్యంలో సుల్తానాబాద్ నుండి భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, ఉట్ల వర ప్రదీప్, బాకం సాయికిరణ్, తొర్రికొండ ప్రభాకర్, సిద్ధ తిరుపతి, గాదాసు మంజుల రవీందర్, గ రిగే శోభారాణి శ్రీనివాస్, చింతల రాజు, అంతటి పుష్పలత, అమిశెట్టి శ్రావణి రాకేష్, వేగోళం పద్మ అబ్బయ్య గౌడ్, తదితరులు తమ అనుచరులతో తరలి వెళ్లారు.

# విజ్జన్న అంటేనే!! అభివృద్ధి!!

**- అభివృద్ధి అంటేనే విజన్న**

**- బాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో తరలిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :**

వెయ్యి రోజుల కాంగ్రెస్ పార్టీ సంబరాల ర్యాలీకి ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఆరవ వార్డ కౌన్సిలర్ భాకం సాయికిరణ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీతో పెద్ద పల్లికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఆరవ వార్డ కౌన్సిలర్ భాకంసాయికిరణ్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చుతూ రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తు న్నారని కొనియాడారు. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయ రమణారావు పెద్దపల్లి నియోజకవర్గంలో వేలాదికోట్ల నిధులు తీసుకువస్తూ అభివృద్ధి పథంలో దూసుకు పోతున్నారని కొనియాడారు. ప్రతిపక్షాలకు, అభివృద్ధిని చూసి మింగుడు పడక అనేక ఆరోపణలు చేస్తున్నారని, ఎన్ని ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని తెలిపారు. చింతకుంట విజయ రమణారావు చేస్తున్న అభివృద్ధి రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుం దని, బిఆర్ఎస్ పార్టీ నాయకులు 10 సంవత్సరాల కాలంలో అధికారంలో ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులలో ఎంతో అభివృద్ధి చేసి చూపించామని, ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని కొనియాడుతున్నారని తెలిపారు. విజయ రమణ రావు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను జీర్ణించుకోలేని బి ఆర్ ఎస్ పార్టీ ఎన్ని ఆరోపణలు చేసిన ప్రజలు నమ్మేస్థితిలో లేరని హెచ్చరించారు. విజయ రమణారావు చేస్తున్న అభివృద్ధితో రానున్న పది సంవత్సరాలు విజయ రమణా రావే ఎమ్మెల్యేగా తిరిగి భారీ మెజార్టీతో గెలుస్తారని ఆరవ వార్డు కౌన్సిలర్ భాకం సాయికిరణ్ స్పష్టం చేశారు.బిఆర్ ఎస్ పార్టీ చేస్తున్న ఆరోపణలను ప్రజలు నమ్మేస్థితిలో లేరని తెలిపారు.పార్టీ మనుగడ కోసమే దాసరి మనోహర్ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు అనవసరమైన ఆరోపణలు చేస్తున్నారని, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా ఉంటుందని సాయికిరణ్ తెలిపారు. విజ్జన్న అంటే అభివృద్ధి అని అభివృద్ధి అంటేనే విజ్జన్న అనేది పెద్దపల్లి ప్రజలు మరిచిపోరని సాయి కిరణ్ గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు న్యాతరి దేవేందర్ ఆరెపల్లి కిరణ్ ఆరెపల్లి హేమన్ రాజ్ మామిడిపల్లి శ్రీకాంత్ కొంద్ర ప్రణయ్ కుమార్ తో పాటు,కార్యకర్తలు,మహిళలు,అభిమానులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు.


# విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే కీలకం

**ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**సుల్తానాబాద్,సెప్టెంబర్ 05(జనంసాక్షి) :**



విద్యార్థుల భవిష్యత్తును తరగతి గదిలో తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు.డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి ని పురస్కరించుకొని జరుపుకునే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను, విద్యార్థులచే వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని,ఏ ఉద్యోగికి దక్కని గౌరవం కేవలం ఉపాధ్యాయునికే దక్కుతుంద న్నారు. ప్రతి విద్యార్థి పట్ల ఉపాధ్యాయుడు క్రమశిక్షణ, కష్టపడి, చదవడం,మంచి విలువలను నేర్పడం,భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉపాధ్యాయులు, విద్యాబోధన చేస్తారని అన్నారు.గురువుల సేవలను గుర్తు చేసుకునే ప్రత్యేకమైన రోజున ప్రతి విద్యార్థి ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని ప్రదర్శించడంలో ముందుండా లన్నారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య స్నేహపూర్వక వాతావరణాన్ని పెం పొందించేలా పలు కార్యక్రమాలను నిర్వహిం చగా, విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి అధ్యం తం ఆనంద ఉత్సవాల మధ్య ఉపాధ్యాయ దినో త్సవాన్ని జరుపుకున్నారు. విద్యార్థుల ప్రసంగాలు పాటలకు అనుగుణంగా చేసిన నృత్యాలు అద్యంతం ఆసక్తిగా సాగాయి, ఉపాధ్యాయులకు విద్యార్థులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సేవలు చిరస్మరణీయం

**నిజాంసాగర్‌లో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు**

**ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం**

**జనం సాక్షి నిజాంసాగర్, సెప్టెంబర్ 5:**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజాంసాగర్ మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ తోట లక్ష్మీకాంతారావు ముఖ్య అతిథిగా హాజరై ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భావి భారత పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని అన్నారు.ప్రస్తుత సమాజంలో విద్యార్థులపై వివిధ రకాల చెడు ప్రభావాలు, దుష్ప్రవర్తనలు ప్రభావం చూపుతున్న తరుణంలో ఉపాధ్యాయులు వారికి ఏది మంచి.. ఏది చెడు అనే విచక్షణ జ్ఞానాన్ని కల్పించి, సన్మార్గంలో నడిపించాలని సూచించారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించడంతో పాటు పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ, నాణ్యమైన ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు.మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానంఈ సందర్భంగా విద్యా రంగంలో విశిష్ట సేవలు అందించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. సన్మానితుల్లో కె. బాలప్రసాద్ (భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మల్లూర్), బి. జోసెఫ్ రత్నకాంత్ (భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అచ్చంపేట), టి. సంగమిత్ర (ఆంగ్ల ఉపాధ్యాయురాలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నిజాంసాగర్), ఆర్. రమాదేవి (ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, గోర్గల్), ఏ. లక్ష్మణ్ గౌడ్ (సహాయక ఉపాధ్యాయుడు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మల్లూర్ తండా), ఐ. బాలరాజు (సహాయక ఉపాధ్యాయుడు, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, నిజాంసాగర్), కె. రమాదేవి (కాంట్రాక్ట్ ఉపాధ్యాయురాలు, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, నిజాంసాగర్), జే. రాజు (మండల సమాచార వ్యవస్థ, మండల వనరుల కేంద్రం, నిజాంసాగర్) ఉన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లికార్జున్, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ సీహెచ్ మనోజ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ శివకృష్ణ, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పండరి, సర్పంచుల సంఘం అధ్యక్షులు శ్రీ లక్ష్మయ్య, మండల ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ సంతోష్ కుమార్, ప్రాథమిక ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు శ్రీ భాస్కర్ గౌడ్, నిజాంసాగర్, అచ్చంపేట సముదాయాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.మండల విద్యాశాఖాధికారి శ్రీ వై. తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ సిబ్బంది కార్యక్రమ నిర్వహణలో చురుకుగా పాల్గొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

